## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَکُمُ اللّٰہُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)


సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్
ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక
Weekly
BADAR Qadian Telugu

సంపుటి 5
సంచిక 36
వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**03 సెప్టెంబర్ 2020, 14 మొహర్రం 1442, హి.ఖ 03 తబూక్ 1399, హి.శ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اَلَمْ تَرَ اِلَی الَّذِیْنَ یُزَکُّوْنَ اَنْفُسَھُمْ ؕ بَلِ اللّٰہُ یُزَکِّیْ مَنْ یَّشَآءُ وَلَا یُظْلَمُوْنَ فَتِیْلًا ○

" అనగా: తమను తాము పవిత్రులమని చెప్పుకొను వారిని గూర్చి నీకు తెలియదా?. వాస్తవమేమనగా, కోరిన వానిని అల్లాహ్ మాత్రమే పవిత్రీ కరించును. వారు ఖర్జూర బీజ రేఖ మాత్రమైనా అన్యాయము చేయబడరు. (నిసా: 50).

పవిత్ర ఖుర్ఆన్ ఆహ్వానించుచున్న ఆ సరళత్వము, ఆ నిజాయితి, ఆ ధైవభీతి, ఆ వినయములు మీలో ఎక్కడున్నాయి? మనకంటు ఒక దైవం ఉన్నాడని కనీసం పొరపాటున కూడ మీకు గుర్తుకు రాడు కదా! కనీసం అతనికై నెరవేర్చవలసిన బాధ్యతలు మనపై ఏమి ఉన్నాయి అనే ఆలోచన కూడ మీ మదిలో ఒక్కసారి కూడ కలుగదు కదా! సత్యమేమిటంటే ఆ సత్యస్వరూపుడితో ఏ అనుబంధాన్ని, ఎటువంటి సంబంధాన్ని, ఏ సాన్నిహిత్యాన్ని కొనసాగించలేదు.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

ధర్మము అనగా నేమి? మన అల్లాహ్ చిట్టచివరి ఆశయం ఏమిటి? ఏ మార్గముల ద్వారా, ఏ విధానాల ద్వారా ఆ ఆశయాలను సాదించు కోగలము. అనే విషయాల గూర్చి పరిజ్ఞానము లేనివారు కొందరు కేవలం సంస్థలను స్థాపించడం, పాఠశాలలను నెలకొల్పడమే ధార్మిక అభివృద్ధికి తోడ్పడుతుంటాయని అంటుంటారు. అందులకే మనోవాంఛలను అంతము చేస్తూ, ముక్తిని ప్రసాదించు సెలయేరు వరకు చేరవేయుటకు అనువైన సత్సంబంధాన్ని, నిజాయితి, నమ్మకముతో, అల్లాహ్‌తో ఏర్పరచుకోవడమే ఈ జీవితపు (ధర్మపు) అసలైన ముఖ్యోద్దేశమని వారు గ్రహించాలి. కేవలం మానవుల అలంకరణ, ప్రయత్నముల వలన విశ్వాసపూరితమైన ఆ ద్వారములు తెరువబడవు. అంతేగాక మానవుడు సిద్ధించుకున్న తత్త్వము కూడ ఈ క్రమములో ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చలేదు. అందులకే అంధకార సమయంలో తన ప్రత్యేకమైన దాసుల ద్వారా అల్లాహ్ తాలా ఆ కాంతిని నిరంతరము ఆకాశము నుండి అవతరింప చేస్తుంటాడు. వాస్తవమునకు ఎవరైతే దైవము నుండి అవతరించబడుతారో వారే దైవముతో సత్సంబంధాన్ని నెలకొల్పుతారు. కావున సందేహాస్పదములో చిక్కుకొని, మనోవాంచలకు బానిసలై అంధాకార కూపంలో నక్కిన ఓ జనులారా! కేవలం ఇస్లాం నామము, ఇస్లాం ఆచారములపై గర్వించకుము. నేటి కాలంలో మీ స్వేచ్ఛాయుతమైన సౌఖ్యము, మీ వర్తమాన సంక్షేమము మరియు మీ జీవిత ఆశయము మీరు కొనసాగిస్తున్న ఈ సంస్థల స్థాపనలలో, పాఠశాలల ఆవిష్కరణల లో లేవని గ్రహించండి. ఈ ప్రయత్నముల వలన ఆరంభములో లాభము చేకూర్చినను, ప్రగతికి ప్రథమ సోపానమైనట్లు కన్పించినను, ఆశయ సాధనకు చాలా దూరంలో నున్నవి. అయినప్పటికి ఈ ప్రయత్నముల వలన మీ మేథస్సులో చురుకుతనం పెరుగవచ్చును. శరీరంలో ఉత్సాహం కలుగచ్చును, పదునైన ఆలోచనలు పరుగెత్తవచ్చును. మరియు పసలేని సంభాషణలకు అలవాటు పడవచ్చును. లేదా పండితుడు, విద్యావంతుడు అని బిరుదు పొందవచ్చును. అంతేగాకా చాలా కాలం విద్యను అభ్యసించడం వలన కొంత మేరకు ఆశయ సాధనలో సహాయకుడు కావచ్చును. కాని ఏ విధముగానైతే సామెత చెప్పుకున్నట్లు ఇరాక్ నుండి ఔషధము తెచ్చేవరకు రోగి మరణించినట్లుగా స్థితి యుండును. అందుకే మేల్కొనుము. వివేకము ప్రదర్శింపుము, తడబడకుము, భక్తిహీనత అవిశ్వాసముతో మీరు పరలోకమునకు ప్రయాణించకుము. అల్లాహ్ తప్పించు గాకా! నామ మాత్రపు విద్యాభ్యాసములపైన పరలోక సౌఖ్యములు అసాధ్యమని ఖచ్చితముగా విశ్వసించండి. అంతేగాకా సందేహాస్పదమైన మలినాలను శభ్రపరుచుటకు ఆకాశ కాంతి తప్పక వెల్గోందవలెను. తద్వారా అత్యాశను చల్లార్చి, అల్లాహ్ యొక్క స్వచ్ఛమైన ప్రేమానురాగాలను, సత్యమైన విధేయత వైపునకు గైకొని పోవును. ఒక వేళ నిన్ను నీవు ప్రశ్నించుకున్నట్లయితే ఒక్క క్షణంలోనే ఆధ్యాత్మిక మార్పుకు కారణమగు నిజమైన సంతృప్తి, నిజమైన ప్రశాంతత, నేటి వరకు మీరు పొందలేదనే సమాధానం మీకు లభించును. అన్నింటిని మించిన విచారకరమైన విషయం ఏమిటంటే మీరు అనవసరపు విషయాలను, పరిపూర్ణము గాని విద్యను వ్యాపింపజేయుటకు ఎంత శ్రద్ధను కనబర్చుతున్నారో అందులో కనీసం పదవ వంతైన దైవ పరంపర విద్య వైపు కనబర్చలేదు. మొదటగా మీరు చేయుచున్న పనులు అధర్మానికి సంభందించినవి. ఒక వేళ ధర్మసమ్మితమైనవే అయినచో అవి కూడ చాలా సాధారణమైనవి. మరియు నిజమైన ఆశయానికి చాలా దూరంలో నున్న పనుల కొరకు మీ జీవితమును వెచ్చించుచుంటిరి. మీలో జ్ఞానం, వివేకం ఉన్నచో అవి మీ లక్ష్య సాధనకు తోడ్పడుచున్నచో మీరు లక్ష్యము సాధించువరకు విశ్రాంతి గొనకుము. ఓ జనలారా! మీరు మీ స్వచ్ఛమైన దైవాన్ని, మీ అసలైన సృష్టి కర్తను, మీ నిజమైన ఆరాధకున్ని గుర్తించి, అతనినే ప్రేమించుచు, అతనికి విధేయులై యుండుట కొరకే సృష్టించబడ్డారు. అందువలన ఎప్పటివరకైతే మీ సృష్టి ముఖ్యోద్దేశమును మీలో పరిపూర్ణముగా అంతర్లీనము చేసుకొని ప్రదర్శింపజూపరో, అప్పటి వరకు మీరు మీముక్తి మార్గమునకు చాలా దూరంలో యున్నట్లు గ్రహించండి. ఒకవేళ మీరు ఆత్మవిమర్శన చేసుకున్నట్లయితే అనుక్షణం అల్లాహ్ ఆరాధనకు బదులు మీ హృదయంలో గల ఒక బహురూపి ప్రపంచ విగ్రహం ముందు ప్రతిక్షణం వెయ్యి సాష్టాంగములు చేయుచున్నారని. అంతేగాకా మిమ్ములను మీరు ప్రపంచ సాధనలోనే మరో వైపు దృష్టి మరల్చలేనంతగా మీ సమయం నంతయు కేంద్రీకరించుకొన్నారని, చివరికి ఈ పర్యావసానపు అంతము ఎలా ఉండుననే అవగాహన కూడ లేకుండిరని. మీ అంతర్గత జీవితముకు మీరే సాక్షులగుదురు. మీలో న్యాయబద్ధత ఎక్కడుంది?. మీలో మాట కొల్పుతనం ఎక్కడుంది? పవిత్ర ఖుర్ఆన్ ఆహ్వానించుచున్న ఆ సరళత్వము, ఆ నిజాయితి, ఆ ధైవభీతి, ఆ వినయములు మీలో ఎక్కడున్నాయి? మనకంటు ఒక దైవం ఉన్నాడని కనీసం పొరపాటున కూడ మీకు గుర్తుకు రాడు కదా! కనీసం అతనికై నెరవేర్చవలసిన బాధ్యతలు మనపై ఏమి ఉన్నాయి అనే ఆలోచన కూడ మీ మదిలో ఒక్కసారి కూడ కలుగదు కదా! సత్యమేమిటంటే ఆ సత్యస్వరూపుడితో ఏ అనుబంధాన్ని, ఎటువంటి సంబంధాన్ని, ఏ సాన్నిహిత్యాన్ని కొనసాగించలేదు. అందులకే కనీసం అతని నామస్మరణం చేయుట కూడ మీకు కష్టతరమగుచున్నది. మీలో విశ్వాసపు సుగుణాలు లేవని అతడు మీకు తెలియజేసినప్పటికినీ, అల్లాహ్ సృష్టి ధర్మము మిమ్ములను సిగ్గుపడునట్లు చేసినప్పటికిని, మీరు అలా ఏమియు లేదంటూ, అతి తెలివిని ప్రదర్శించుచు, వితండ వాదములు చేయుచున్నారు. ఒక వేళ మీ ప్రాపంచిక సాధన చింతనలో, ఆలోచనలలో అత్యధిక తెలివితేటలను వినియోగించుచు, గాంభీర్యమును ప్రధర్శించినప్పటికిని మీ సామర్థ్యము, మీ సూక్ష్మజ్ఞానము, మీ దూరదృష్టి, కేవలం ప్రపంచ అంచుల వరకే వ్యాపించి ఉండును. అంతేగాకా మీ ఆత్మలను సృష్టించి, వాటి చిరకాలపు నిలయం కొరకు ఏర్పాటు చేయబడిన ఆ పరలోకపు ఒక మూలను కూడ మీ తెలివి తేటల ద్వారా కనుగొనలేరు.


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హజ్రత్ సఅద్ రజి ప్రస్తావన కొనసాగుచున్నది. హజ్రత్ సఅద్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి బదర్, ఉహద్, ఖందఖ్, హుదేబియా, ఖైబర్, మక్కా విజయంలతో పాటు అన్ని యుద్ధాలలో పాల్గొన్నారు. వీరు రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉత్తమ విల్లుకారులలో ఒక అనుచరులు.

హజ్రత్ సఅద్ రజి దైవ మార్గంలో రక్తం కారునట్లు చేసిన వారిలో మొట్టమొదటి వారు. వీరు దైవ మార్గంలో బాణాలు సంధించిన వారిలో కూడ మొదటి వారే. ఈ యుద్ధంను హజ్రత్ అబూ ఉబైదత్ బిన్ హారిస్ యుద్ధం అని కూడ అంటారు.

మరల హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజి అను మరొక యుద్ధం హిజ్రి రెండవ సంవత్సరము, జమాది ఉస్సాని మాసంలో జరిగింది. ఈ యుద్ధంలో హజ్రత్ సఅద్ రజి కూడ పాల్గొన్నారు.

ఉహద్ యుద్ధ సమయంలో జయం తరువాత ఏర్పడిన పరాజయ స్థితిలో సైన్యం చెల్లా చెదురైనప్పుడు హుజూర్ (స)తో పాటు నిలకడగా ఉన్నటు వంటి కొందరు అనుచరులలో హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి ఒకరు.

ఉహద్ యుద్ధ సమయంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ విల్లులో నుండి నా కొరకు బాణాలను ముందు పర్చినారు. ఆపై హుజూర్ (స) ఇలా తెల్పినారు: నీవు బాణాలు సందిస్తూనే ఉండుము. నా తల్లి దండ్రులు నీకు అంకితమైపోవుదురు గాకా!

హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి తన సంపదలో 2/3 వంతు ధనమును దాన ధర్మాలు చేయుటకు అనుమతిని కోరగా హుజూర్ (స) అనుమతిని నిరాకరించారు. కాగా హజ్రత్ సఅద్ సగం ధనమును ఖర్చు చేయుటకు అనుమతిని కోరగా, అందుకు కూడ హుజూర్ (స) నిరాకరించారు. అప్పుడు హజ్రత్ సఅత్ రజి 1/3 వంతు ధనమును దాన ధర్మాలు చేయుటకు అనుమతిని కోరగా హుజూర్ (స) అనుమతిని ఇచ్చారు కాని, అది కూడ పెద్ద మొత్తమే అవుతుందని హెచ్చరించారు.

ఖుర్‌ఆన్ బోధనలు వారి గుణగణాలు వారి అలవాట్లలో ఒక విప్లవాన్ని సృష్టించాయి. వారి గత జీవితంపై ఒక మరణం ఆవహించింది. వారిని ఉన్నత గుణగణాలు గలవారిగా, ఉన్నత సత్ప్రవర్తన గలవారిగా తీర్చిదిద్దింది. దాని ఫలితముగా వారు ప్రపంచంలో ఇస్లాంను వ్యాపింప జేయువారైనారు. ఇస్లాం బోధనలకు అనుగుణముగా నడుచుకుంటూ స్వచ్ఛమైన ముసల్మానులుగా తీర్చిదిద్దబడ్డారు. ఏ భయం, భ్రాంతి, ఏ అధికారం వారిని పిరికి వారిని చేయలేక పోయాయి.

నేడు కూడ కొందరి పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు చదివింతును. వీటిలో మొదటి జనాజ గౌ॥ బుష్రా అక్రమ్ గారిది. వీరు ముహమ్మద్ అక్రమ్ బాజ్వ నాజిర్ తాలీముల్ ఖుర్‌ఆన్ వ వఖ్ఫె ఆర్జి పాకిస్తాన్ గారి సతీమణి. వీరు 25 మార్చి 2020 తేదీన 66 సం॥ల వయసులో మృతి చెందారు. రెండవ జనాజ ఇఖ్బాల్ అహ్మద్ గారిది. ఇఖ్బాల్ అహ్మద్ నాసిర్ గారు పీర్‌కోటి అనగా కరోండి జిల్లాకు చెందినవారు. 14 జూలై 2020 తేదీన 82 సంవత్సరముల వయసులో వీరు మృతి చెందారు. మరో జనాజ గౌ॥ ముహమ్మద్ అన్వర్ అహ్మద్ హైద్రాబాదీ గారిది. 22 మే తేదీన 94 సం॥ల వయసులో మృతి చెందారు. నేటి చివరి జనాజ గౌ॥ సలీమ్ హసన్ అల్‌జాబి కీర్తి శేషవులు గారిది. వీరు సిరయా నివాసులు. 30 జూన్ తేదీన 90 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా అలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 24 జులై 2020,(24 వఫా 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِينَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ـ مٰلِكِ يَوْمِ الدِّينِ ـ

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ـ

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ـ

హజ్రత్ సఅద్ రజి ప్రస్తావన కొనసాగుచున్నది. హజ్రత్ సఅద్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి బదర్, ఉహద్, ఖందఖ్, హుదేబియా, ఖైబర్, మక్కా విజయంలతో పాటు అన్ని యుద్ధాలలో పాల్గొన్నారు. వీరు రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉత్తమ విల్లుకారులలో ఒక అనుచరులు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 105, సఅద్ బిన్ అబీ వఖాస్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహెరూత్ లిబ్నాన్ 1990)

హజ్రత్ సఅద్‌రజిను గూర్చి ఒక కథనములో ఈ విధముగా పేర్కొనబడింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన యుద్ధాలలోని ఒక యుద్ధంలో ఒకానొక సందర్భమున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద కేవలం హజ్రత్ తల్హా రజి మరియు హజ్రత్ సఅద్ రజి కాకుండ మరెవరు కూడ లేకుండెను. (సహి ముస్లిం కితాబుల్ ఫజాయిలు స్సహాబ, బాబ్ ఫజాయిలు తల్హాతు వ జుబైర్ 2415).

హజ్రత్ సఅద్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు యుద్ధాలకు బయలుదేరు విషయంను గూర్చి ఈ విధముగా తెలిపారు: మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు యుద్ధాలకు బయలు దేరే వారము. ఆ పరిస్థితులలో మా వద్ద తినడానికి సరిగ్గా తిండి పదార్థాలు కూడ ఉండేవి కావు. కేవలం కొన్ని చెట్ల ఆకులనే ఆహారముగా తినేవారము. ఫలితముగా మా బహిర్భూమి పరిస్థితి ఎంత దారుణంగా ఉండేదనగా, మేము కూడ ఒంటెల వలే, మేకల వలె విసర్జించేవారము. అనగా ఎండిపోయి ఉండేది. ఏ మాత్రం సాఫిగా ఉండేది కాదు. మరొక కథనములో వారు ఇలా తెల్పినారు: ఆ కాలంలో మేము బబూల్ అనే చెట్ల ఆకులను, తోలును తినేవారము. ఇది ముల్లతో కూడిన ఒక రకమైన చెట్టు. (సహి బుఖారి, కితాబుల్ మనాకిబ్ సఅద్ బిన్ అబీ వఖాస్, హదీస్ 3728) (జామిఅ తిర్మిజి, అబువాబు జైద్, బాబ్ మా జాఅ ఫి మ ఇషతు అస్‌హాబున్నబీ సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్ సంఖ్య 2366).

హజ్రత్ సఅద్ రజి దైవ మార్గంలో రక్తం కారునట్లు చేసిన వారిలో మొట్టమొదటి వారు. వీరు దైవ మార్గంలో బాణాలు సంధించిన వారిలో కూడ మొదటి వారే. ఈ యుద్ధంను హజ్రత్ అబూ ఉబైదత్ బిన్ హారిస్ యుద్ధం అని కూడ అంటారు. (సునన్ ఇబ్నే మాజా, కితాబులు స్సనతు, బాబ్ ఫజల్ సఅద్ బిన్ అబీ వఖాస్, హదీస్ సంఖ్య 131) (అల్ ఇస్తియాబు ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 2, పుట 607, దారుల్ జీల్ బెహెరూత్ ) ( ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 2, పుట 453, సఅద్ బిన్ మాలిక్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహెరూత్ లిబ్నాన్ 2003).

దాని వివరణ ఇలా గలదు. హిజ్రి రెండవ సంవత్సరము రబీవుల్ అవ్వల్ మాసంలో ఒక యుద్ధం జరిగినది. ఆ యుద్ధానికి హజ్రత్ ఉబైదత్ బిన్ హారిస్ అని నామకరణం చేయడం జరిగింది. ఈ యుద్ధంను గూర్చి తెల్పుచూ సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి గారు ఇలా వ్రాసారు: ఇందులో కొంత భాగాన్ని లేదా బహుశా మొత్తాన్ని కూడ గతంలో వినిపించడం జరిగింది. అయినా కూడ ఇక్కడి సందర్భో చితముగా కొద్దిగా వినిపించెదను.

రబీవుల్ అవ్వల్ మాసపు ప్రారంభములో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు తమ సమీప బంధువైన ఉబైదత్ బిన్ హారిస్ ముత్తలబి ఆధ్వర్యంలో ముహాజిర్లకు చెందిన 60 మంది గుర్రపు స్వారి చేయువారిని లేదా ఒంటెలపై స్వారి చేయువారిని బృందముగా పంపించడం జరిగింది. ఈ బృందాన్ని పంపించడం యొక్క ఉద్దేశమేమనగా, మక్కాకు చెందిన ఖురైషుల దాడులను అడ్డుకోవడం. కావున హజ్రత్ ఉబైదత్ బిన్ హారిస్ మరియు వారి మిత్రులు కొంత దూరం ప్రయాణం చేసి సనియతుల్ మర్రత్ అనే ప్రాంతానికి చేరుకున్నారు. (మక్కా మరియు మదీనాల మధ్య ఉన్నటు వంటి ఒక ప్రాంతాన్ని సనియతుల్ మర్రత్ అని పిలుస్తుంటారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేసినప్పుడు ఈ ప్రాంతం నుండే మదీనాకు చేరుకున్నారు.) అక్కడ వారికి అక్రమా బిన్ అబూ జహల్ ఆధ్వర్యంలో ఆయుధాలతో కూడిన రెండు వందల సైనికులు గుడారాలు వేసుకొని ఉండడం కనిపించారు. అలా ఇరు వర్గీయులు ఎదురెదురు పడ్డారు. పరస్పరం పోరాడుకున్నారు. కొందరు బాణాలతో యుద్ధం చేశారు. కాని ముసల్మానుల వెనుకాల బహుశా మరొక సైన్యం ఉండవచ్చునని మక్కాకు చెందిన ఖురైష్‌లు భయభ్రాంతులకు గురై యుద్ధం చేయకుండా వెను దిరిగి పారిపోయారు. ఆ సమయంలో ముసల్మానులు వారిని వెంబడించలేదు. ఏది ఏమైనప్పటికి మక్కా వారి సైన్యంలో నుండి ఇద్దరు వ్యక్తులు హజ్రత్ మిఖ్దాద్ బిన్ అమర్ రజి మరియు హజ్రత్ ఉత్బా బిన్ ఘజ్వాన్‌లు అక్రమా బిన్ అబూ జహల్ సైన్యంను వీడి ముసల్మానుల సైన్యంలో చేరినారు. ఆ ఇరువురు సమయం లభించినప్పుడు ముసల్మానులలో చేరాలనే ఉద్దేశంతోనే ఖురైష్‌లతో పాటు బయలు దేరారని కూడ వ్రాయబడింది. ఎందుకనగా వారు మనస్పూర్తిగా ముసల్మానులైనప్పటికి వారి బలహీనత మరియు భయం వలన ఖురైష్‌లకు బయపడుతూ ప్రస్థానం చేయుటకు సహసించలేదు. (ముఅజముల్ బల్దాన్ సంపుటి 2, పుట 99-100, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ ) ( సేకరణ సీరత్ ఖాతమున్నబీయ్యాన్ (స) రచయిత రాజకుమారులు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ గారు పుట 328)

హిజ్రి రెండవ సంవత్సరము, జమాది ఉల్ అవ్వల్ మాసంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ ఆధ్వర్యంలో ఎనమిది మంది ముహాజిర్లతో కూడిన ఒక బృందాన్ని ఖురైష్‌ల కదలికలను తెలుసుకోవడం కొరకు ఖర్రార్ ప్రాంతం వైపు పంపించారు. ఖర్రార్ కూబ హిజాజ్‌లోని జొహఫా సమీపంలో ఉన్నటు వంటి ఒక ప్రాంతం పేరు. మొత్తానికి వీరు అక్కడి చేరుకున్నారు కాని శత్రువులు వీరికి కనిపించలేదు. (ముఅజముల్ బల్దాన్ సంపుటి 2, పుట 400, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ ) ( సేకరణ సీరత్ ఖాతమున్నబీయ్యాన్ (స) రచయిత రాజకుమారులు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ గారు పుట 328)

మరల హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజి అను మరొక యుద్ధం హిజ్రి రెండవ సంవత్సరము, జమాది ఉస్సాని మాసంలో జరిగింది. ఈ యుద్ధంలో హజ్రత్ సఅద్ రజి కూడ పాల్గొన్నారు. ఈ యుద్ధంను గూర్చి కూడ నేను గతంలోనే తెలియ జేశాను. కాని సీరత్ ఖాతమున్నబీయ్యాన్‌లో ఉన్నటు వంటి విషయాన్ని ఇక్కడ కూడ కొద్దిగా తెలియజేయుదును.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖురైష్‌ల కదలికలను, వారి పనులను గూర్చి చాలా వివరముగా సమీపం నుండి తెలుసుకోవాలని, తద్వారా వారికి తగిన ఏర్పాట్లను సమయం కంటే ముందే సిద్ధం చేసుకున్నచో అకస్మిక దాడుల నుండి మదీనాను కాపాడుకోవచ్చునని భావించారు. కావున ఈ ఉద్దేశంతోనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎనమిది మంది ముహాజిర్లతో కూడిన ఒక బృందాన్ని ఏర్పాటు చేసినారు. ఆ బృందంలో ఉద్దేశపూర్వకముగానే ఖురైష్‌కు చెందిన వివిధ తెగలతో సంబంధమున్న వారిని ఎంచుకున్నారు. తద్వారా ఖురైష్‌ల అంతర్గత తయారీలను గూర్చి పూర్తి స్థాయిలో తెలుసు కోవచ్చును అని భావించారు. కావున ఈ బృందానికి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ మేనత్త కుమారుడైన హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజిను అమీర్‌గా నియమించారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ బృందాన్ని పంపుచూ, ఆ బృంద నాయకునికి వారిని ఎక్కడి, ఎందుకు పంపుచున్నారనే విషయాన్ని తెలుపకుండా వారి చేతికి ఒక సీల్ వేసిన లేఖను అందిస్తూ, ఇందులో మీ కొరకు మార్గదర్శకాలు ఉన్నాయి. మీరు మదీనా నుండి రెండు రోజుల ప్రయాణాన్ని పూర్తి చేసిన తరువాత ఈ లేఖను తెరిచి చదువుము. అందుకు అనుగుణముగా నడుచుకొనుము అని తెలుపడం జరిగింది. మొత్తానికి వారు కూడ రెండు రోజుల ప్రయాణం పూర్తి చేసిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం ఆ లేఖను తెరిచి చూడడం జరిగింది. అందులో ఇలా వ్రాసి ఉన్నది. మీరు మక్కా మరియు తాయిఫ్‌ల మధ్యలో ఉన్నటు వంటి నఖ్లా లోయ వద్దకు చేరుకొనుము. అక్కడికి చేరుకొని మీరు ఖురైష్‌ల కదలికలను గూర్చి వివరముగా తెలుసుకొని మాకు సమాచారమును అందించండి. మరల ఆ లేఖ క్రింది భాగంలో “ ఈ లక్ష్యంను గూర్చి తెలిసిన తరువాత మీలో ఎవరైన ఆ బృందంలో ఉండకూడదని భావించినచో, వెను దిరిగి రావాలనుకున్నచో నిస్సందేహముగా వచ్చుటకు అనుమతి ఇవ్వగలవు” అని కూడ వ్రాసి ఉన్నది. అబ్దుల్లాహ్ రజి హుజూర్ (స) ఆదేశం మేరకు ఆ విషయాన్ని తమ తోటివారికి తెలియజేశారు. అందుకు అందరు ముక్త కంఠంతో మేము ఈ లక్ష్యం కొరకు సిద్ధముగా ఉన్నాము. మాలో ఎవరు కూడ వెను దిరిగివెళ్ళరు అని సంతోషంతో సమాధానము ఇచ్చారు. ఆ తరువాత ఈ బృందం నఖ్లా లోయవైపు బయలు దేరింది.

మార్గ మధ్యలో హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి మరియు హజ్రత్ ఉత్బా బిన్ ఘజ్వాన్ రజి ల ఒంటెలు తప్పిపోయాయి. వారు ఆ ఒంటెలను వెదుకుతూ వెదుకుతూ దారి తప్పిపోవడం వలన తమ మిత్రులకు దూరమైయ్యారు. వారు ఎంతగా ప్రయత్నించినను వారు కలుసుకోలేక పోయారు. అలా ఆ ఎనమిది మంది బృంద సభ్యులలో ఇప్పుడు ఆరుగురే మిగిలినారు. వారు అలాగే ముందకు వెళ్ళిపోయారు. ఈ విషయంలో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఒక అవిశ్వాసి ఆరోపకుడైన మిస్టర్ మార్గోలేస్ గురించి ఈ విధముగా వ్రాసారు. ఈ వ్యక్తి తన కథనములో అనుమానం ను రేకిత్తించడం కొరకు హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి మరియు వారి మిత్రుని గూర్చి ఈ విధముగా పేర్కొన్నాడు.

సఅద్ బిన్ అబీ వఖాస్ రజి మరియు ఉత్బా రజి ఇరువురు కావాలనే తమ ఒంటెలను వదిలి పెట్టారు. ఆపై వాటిని వెదుకుచున్నట్లుగా నటిస్తూ వెనుకాలే ఉండిపోయారు.

ఈ ఆరోపణను ఖండిస్తూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఈ విధముగా పేర్కొన్నారు. ఇస్లాం కొరకు తమ ప్రాణాలను అర్పించుటకు సిద్ధముగా ఉన్నటు వంటి ఈ సేవకులను పరిశీలించి చూసినచో వాస్తవానికి వారి జీవితపు ఒక్కొక్క ఘటన వారి ధైర్యం, అంకిత భావానికి నిదర్శనం అని తెలుస్తుంది. వారిలో ఒకరు బ ఇయిరే మవూనలో అవిశ్వాసుల చేతులో అమరుడు కాగా, మరొకరు ఎన్నో భయంకరమైన యుద్ధాలలో ఎంతో ప్రావీణ్యతను ప్రదర్శిస్తూ చివరికి ఇరాక్ విజయానికి కారకుడైనారు. అలాంటి వారిని ఇలా అనుమానించడం అది కూడ కేవలం కల్పితమైన ఆలోచనల వలన ఇలా అనుమానాలను రేకెత్తించడం కేవలం మార్గోలేస్‌కే సాధ్యమవుతుంది. పైగా అన్నింటికన్న ఆశ్చర్యకరమైన విషయమేమనగా మార్గోలేస్ తన పుస్తకాన్ని నేను అన్ని రకాల రాగద్వేషాల నుండి దూరమై ఈ పుస్తకాన్ని రచిస్తున్నాను అని ప్రమాణం చేశాడు.

మొత్తానికి ఈ చిన్నపాటి బృందం నఖ్లాకు చేరుకుంది. తమ కార్యదీక్షలో నిమగ్నమైపోయింది. సమాచారాన్ని సేకరించడం ప్రారంభించింది. పైగా తమను ఎవరు గుర్తుపట్టకుండా ఉండటం కొరకు వారు తమ తల నీలాలను తీయించు కున్నారు. తద్వారా బాటసారులు వారిని ఉమ్రా యాత్రికులుగా భావించెదరని, తమను అనుమానించరని భావించారు. కాని వారు అక్కడికి చేరుకున్న కొన్ని రోజులకే అనుకోకుండా అక్కడికి తాయిఫ్ నుండి మక్కాకు వెళ్ళుచున్నటు వంటి ఖురైష్‌లకు చెందిన ఒక చిన్న పాటి వ్యాపార బృందం అనుకోకుండా అక్కడికి చేరుకుంది. ఫలితముగా రెండు బృందాలు ఎదరెదరు పడ్డాయి. కావున ముసల్మానులు ఇష్టం లేకున్న అక్కడ నెలకొన్న పరిస్థితుల దృష్ట్య తప్పని పరిస్థితులలో ఆ బృందంపై దాడిచేసి ఆ బృంద సభ్యులను ఖైదిలుగా బంధించాలని లేదా వారిని హతమార్చాలని నిర్ణయించుకున్నారు. ముసల్మానులు ఈ నిర్ణయాన్ని తమ ఇష్టానికి వ్యతిరేకముగా తీసుకున్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ధాడి చేయమని ఆదేశించలేదు. కాని నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా వారు ఈ నిర్ణయాన్ని తీసుకోవలసి వచ్చింది. మొత్తానికి వీరు అల్లాహ్ పేరుతో వారిపై దాఢి చేశారు. ఫలితముగా ఒక అవిశ్వాసుడు మరణించాడు, ఇద్దరు అవిశ్వాసులు బంధించబడ్డారు, కాని దురదృష్టం కొద్ది నాలుగవ వ్యక్తి తప్పించుకొని పారిపోయాడు. ముసల్మానులు అతనిని పట్టుకోలేక పోయారు. అలా వారి ఈ నిర్ణయం విజయవంతం అవుతూ అవుతూ అపజయముగా మారిపోయింది. మొత్తానికి ముసల్మానులు ఆ బృంద సభ్యుల సామాగ్రిని ఆధీన పర్చుకొని ఖైదీలను, సంపదను తీసుకొని త్వరత్వరగా మదీనాకు తిరిగి వచ్చారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యాపార బృందంపై దాడి చేసిన విషయం తెలియగానే హుజూర్ (స) చాలా కోపగ్రస్తుడైనారు. ఆ కోపంలో “ మా అమర్తుకుం బి ఖితాలిన్ ఫి షహ్రిల్ హరామ్ అనగా నిషేధిత నగరంలో యుద్ధం చేయమని నేను మీకు అనుమతి నివ్వలేదు కదా?” అని హెచ్చరించారు. అంతేగాకా వారు తీసుకవచ్చిన యుద్ధ

సంపదను తీసుకొనుటకు కూడ హుజూర్ (స) నిరాకరించారు. మరోవైపు ముసల్మానులు నిషేధిత నగర కట్టుబాట్లను తెంచినారని ఖురైష్‌లు గగ్గోలు పెట్టడం ప్రారంభించారు. వారు అలా గగ్గోలు పెట్టుటకు గల కారణం ఆ దాఢిలో వారి ఒక నాయకుడి కుమారుడు మరణించాడు. వాస్తవానికి అతడు నాయకుడి కుమారుడు కాదు స్వయముగా నాయకుడే అతని పేరు ఉమర్ బిన్ హజర్మి మరణించాడు. మొత్తానికి ఆ మధ్య కాలంలోనే మక్కాకు చెందిన అవిశ్వాసులు వారి ఖైధీలను విడిపించుకొనుటకు మదీనాకు చేరుకున్నారు. కాని హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి మరియు హజ్రత్ ఉత్బా బిన్ ఘజ్వాన్ రజి ఇరువురు ఇంకా మదీనాకు చేరుకోనందున ఒకవేళ వారు ఖురైష్‌లకు చిక్కినచో ఖురైష్‌లు వారిని ప్రాణాలతో వదిలి పెట్టరని వారి విషయంలో ఆపదను తలచి, వారు తిరిగి వచ్చేంత వరకు ఖైధీలను వదిలి పెట్ట కూడదని భావించి, మా మనుషులు క్షేమముగా తిరిగి వచ్చేంత వరకు మీ వారిని వదలి పెట్టే సమస్యే లేదని వారికి సమాధానమిచ్చారు. మొత్తానికి ఆ ఇరువురు క్షేమముగా మదీనా చేరుకున్న తరువాత ఆ ఖైధీలను వదిలివేయడం జరిగింది. ఆ ఇరువురు ఖైధీలలో ఒకరిపై మదీనా వారి ప్రభావం పడడం వలన అతడు ముసల్మానుడైనాడు. చివరికి బ ఇయిరే మవూన యుద్ధంలో అమరుడైనారు. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్, రాజకుమారులు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి, పుట 330-334)

బదర్ యుద్ధం కంటే ముందు పరిస్థితులను గూర్చి తెలియజేస్తూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ గారు సీరత్‌ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ విధముగా వ్రాసారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ వైపు వేగంగా ప్రయాణిస్తున్నారు. వారు బదర్ ప్రాంతానికి సమీపంనకు చేరుకున్న తరువాత ఏదో తెలియని కారణం వలన (ఆ కారణం ఏ కథనాలలో పేర్కొన బడలేదు) హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజిను తమ వెనకాల కూర్చోబెట్టుకొని ఇస్లామీయ సైన్యం కంటే ముందుకు వెళ్ళారు. ఆ సమయంలో హుజూర్ (స)కు మార్గ మధ్యలో ఒక వృద్ధ మహిళ కలవడం, ఆమే మాటల ద్వారా బదర్ సమీపంలో ఖురైష్‌ల ఒక సైన్యం ఉన్నట్లు తెలవడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకొని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వెనుదిరిగి వచ్చారు. ఆపై హజ్రత్ అలీ రజి, హజ్రత్ జుబైర్ బిన్ అవ్వామ్ రజి మరియు హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజిలను పూర్తి సమాచారంను తెలుసుకొనుటకు ఖురైష్‌ల వైపు పంపించారు. వీరు బద్రీ లోయలోకి చేరుకోగా, అక్కడ మాక్కకు చెందిన కొందరు వ్యక్తులు అక్కడి చెలిమ నుండి నీటిని నింపుకోవడంను చూశారు. ఆ అనుచరులు వారిపై వారిపై దాఢి చేసి వారిలో నుండి ఒక నిగ్రో బాసను పట్టుకొని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకవచ్చారు. హుజూర్ (స) ఆ బానిసను ఎంతో ప్రేమగా ఖురైష్‌ల సైన్యం ఎన్నడ ఉన్నదో తెలుపమని కోరగా, అతడు ఎదురుగా ఉన్నటు వంటి మట్టి దిబ్బల వెనుక ఉన్నదని సమాధానమిచ్చాడు. మరల హుజూర్ (స) సైన్యంలో ఎంత మంది ఉన్నారు అని ప్రశ్నించగా, అతడు చాలా మంది ఉన్నారు కాని వారి పూర్తి సంఖ్య తనకు తెలియదని చెప్పాడు. అందుకు హుజూర్ (స) మరల అతనిని సరే మంచిది, వారి కోసం రోజు ఎన్ని ఒంటెలను కోస్తున్నారు అని ప్రశ్నించారు. అందుకు అతడు 10 ఒంటెలు అని సమాధానమిచ్చాడు. అప్పుడు హుజూర్ (స) అనుచరుల వైపు చూస్తూ బహుశా వారి సైన్యంలో వెయ్యి మంది ఉండవచ్చును అని తెలిపారు. వాస్తవానికి కూడ వారు అంతే సంఖ్యలో ఉన్నారు. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ (స) రాజకుమారులు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) పుట 355-356)

ఈ విషయాన్ని కూడ కొంత మేరకు నేను వివరముగా గతంలోనే ప్రస్తావించాను. బదర్ యుద్ధ సమయంలో హజ్రత్ సఅద్ రజి ధైర్య సహాసాలను గూర్చిన కథనము మనకు లభిస్తుంది. బదర్ యుద్ధంలో హజ్రత్ సఅద్ రజి పాదాచార సైన్యంలో ఉన్నప్పటికి గుర్రపు సైన్యపు వీరుడి వలే పోరాడినారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 104, సఅద్ బిన్ అబీ వఖాస్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్, లిబ్నాన్ 1990) )

ఈ కారణం చేతనే హజ్రత్ సఅద్ రజికు ఫారిసుల్ ఇస్లాం అనే బిరుదు గలదు. అనగా ఇస్లాం యొక్క గుర్రపు సైన్యం.

(ఉమ్దతుల్ ఖారి, షరహ్ సహి బుఖారిచ సంపుటి 1, పుట 305, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2001).

ఉహద్ యుద్ధ సమయంలో జయం తరువాత ఏర్పడిన పరాజయ స్థితిలో సైన్యం చెల్లా చెదురైనప్పుడు హుజూర్ (స)తో పాటు నిలకడగా ఉన్నటు వంటి కొందరు అనుచరులలో హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి ఒకరు. (ఖుత్బాతే తాహిర్, జల్సా సాలానా ఉపన్యాసం, ఖిలాఫత్‌కు ముందు) జల్సా సాలాన ఉపన్యాసం 1979, పుట 337)

ఉహద్ యుద్ధ సందర్భములో హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి సోదరుడు ఉత్బా బిన్ అబీ వఖాస్ అవిశ్వాసుల వైపు నుండి యుద్ధంలో పాల్గొన్నాడు. పైగా అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడి కూడ చేశాడు. ఆ ఘటనను హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబేహ్ రహ్మ తమ ఉపన్యాసంలో ఈ విధముగా తెల్పినారు: ఉత్బా చాలా దురదృష్టవంతుడు. అతడు బలమైన దాడి చేసి హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం క్రింది దవడకు చెందిన రెండు దంతాలను విరగొట్టినాడు. పైగా దవడకు కూడ చాలా లోతైన గాయం ఏర్పడింది. ఉత్బా సోదరుడైన హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి ముసల్మానుల వైపు నుండి పోరాడుచున్నాడు. వారిని ఉత్బా దురాఘతం గురించి తెలియగానే ప్రతీకారపు జ్వాల అతని హృదయంలో చెలరేగింది. హుజూర్ రహ్మ మరల ఇలా తెల్పినారు: హజ్రత్ సఅద్ ఇలా తన ఆవేదనను వ్యక్త పర్చుకున్నాడు. నాకు నా సోదరుడిని హతమార్చాలనే కోరిక ఎంత బలముగా కల్గినదనగా అలాంటి కోరిక గతంలో ఎవరి విషయంలో కలుగలేదు. రెండు సార్లు శత్రువుల సైన్యంను చీల్చుకుంటూ ఆ దుష్టున్ని అన్వేషిస్తూ ముందుకు వెళ్ళాడు. దొరికినచో తన ఖడ్గంతో అతడిని ముక్కలు ముక్కలు చేసి తన జ్వాలను చల్లార్చుకోవాలని ప్రయత్నించాడు. కాని అతడు నన్ను చూసిన ప్రతి సారి గుంట నక్క తప్పించుకున్నట్లుగా నక్కి నక్కి తప్పించుకోసాగాడు. అలా నేను మూడవ సారి శత్రువు సైన్యంలోకి చొచ్చుటకు ప్రయత్నించగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కరుణా దృక్పథంతో నీ ప్రాణాలను అర్పించుటకు ప్రయత్నిస్తున్నావా? అని మందలిస్తూ నా ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. ఫలితముగా నేను నా ఉద్దేశాన్ని విరమించుకున్నాను. ( ఖుత్బాతే తాహిర్, ఖిలాఫత్‌కు ముందు జల్సా సాలానా ఉపన్యాసం 1979, పుట 346).

ఉహద్ యుద్ధ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు నిలకడగా ఉన్నటువంటి అనుచరులు కొద్ది సంఖ్యలోనే ఉన్న సమయంలో హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి గారిని గూర్చి రాజకుమారులు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు ఈ విధముగా తెల్పినారు:

" హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి కు స్వయముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు బాణాలు అందించేవారు. హజ్రత్ సఅద్ రజి ఆ బాణాలను శత్రువులపై ఎంతో ఉత్సాహముగా విసిరేవాడు. ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ రజితో ఇలా అన్నారు. నా తల్లి దండ్రులు నీకు అంకితము అగుదురు గాకా! నీవు నిరాటంకముగా బాణాలు విసురుతూనే ఉండుము. సఅద్ రజి చివరి క్షణాల వరకు ఈ పదాలను ఎంతో గర్వముగా చెప్పుకునేవాడు. " (సీరత్ ఖాతమున్నబీయ్యీన్, రాజకుమారులు, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం. ఏ పుట 495).

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి ఇలా తెల్పినారు: ఉహద్ యుద్ధ సమయంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ విల్లులో నుండి నా కొరకు బాణాలను ముందు పర్చినారు. ఆపై హుజూర్ (స) ఇలా తెల్పినారు: నీవు బాణాలు సందిస్తూనే ఉండుము. నా తల్లి దండ్రులు నీకు అంకితమైపోవుదురు గాకా! ( సహి బుఖారిచ కితాబుల్ మఘాజి, బాబ్ ఇజ్ హమ్మత్ త్వాఇఫతాని మిన్‌కుం అన్ తఫ్‌షలా.. హదీస్ 4055)

హజ్రత్ అలీ రజి మరల ఇలా తెల్పినారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి విషయంలో గాకుండా మరెవరి కొరకు తమ తల్లిదండ్రులను అంకితం చేస్తూ దుఆలు చేయడాన్ని నేను చూడలేదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధ సమయంలో హజ్రత్ సఅద్ రజి ఇలా అన్నారు. నీవు నిరాటకంగా బాణాలను సందిస్తూనే ఉండుము. నా తల్లిదండ్రులు నీకు అంకితమగును గాకా! ఓ ధైర్య సహసాలు కల్గిన వ్యక్తి! నీవు నిరభ్యంతరముగా బాణాలను సందిస్తూనే ఉండము. (జామిఅ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్, బాబ్ అరమ్ ఫిదాక్ అబీ వ ఉమ్మి, హదీస్ 3753)

ఇక్కడ మరొక విషయం కూడ ప్రస్తావించ వలసి యున్నది. హజ్రత్ సఅద్ రజి ను గూర్చియే గాకుండా చరిత్రలో హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి విషయంలో కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఫిదాక అబీ వ ఉమ్మీ అనగా నీపై నా తల్లి దండ్రులు అంకితమగును గాకా! అని దుఆ చేసినట్లు కథనాలు లభిస్తాయి. ఇది బుఖారికి చెందిన కథనము. ( బుఖారి కితాబుల్ ఫజాయిల్, అస్‌హాబున్నబీ సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ మనాకిబ్ అజ్జుబైర్ బిన్ అవామ్ రజి హదీస్ సంఖ్య 3720).

ఉహద్ యుద్ధమును గూర్చి తెల్పుచూ హజ్రత్ సఅద్ రజి ఇలా తెల్పినారు: ఉహద్ యుద్ధం రోజున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం

నా కొరకు తమ తల్లిదండ్రులను ఏకం చేశారు. అన్యారాధులలో ఒక వ్యక్తి ముసల్మానులలో నిప్పును రాజేశాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారితో అనగా హ్రజత్ సఅద్‌రజితో నీవు బాణాలను సంధించుము నా తల్లి దండ్రులు నీకు అంకితము అగుదురు గాకా! అని దుఆ చేశారు. హ్రజత్ సఅద్ రజి మరల ఇలా అన్నారు: నేను ముఖము లేని బాణమును అతని ప్రక్కకు విసరగా దాని వలన ఆ అన్యారాధులు మరణించాడు. పైగా అతడు వివస్త్రుడైనాడు. అతని మరణం వలన దైవ రపవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆనందించడను నేను చూశాను. (సహి ముస్లిం, కితాబుల్ ఫజాయిల్ స్సహాబ, బాబ్ ఫజల్ సఅద్ బిన్ అబీ వఖాస్ 2412)

మరొక కథనములో ఈ విధముగా గలదు. ఆ అన్యారాధుడు (చారిత్రాత్మక పుస్తకాలలో అతని పేరు హిబ్బాన్ అని పేర్కొనడం జరిగింది). ఒక బాణాన్ని హ్రజత్ ఉమ్మే అయిమన్ రజి ప్రక్కన పడింది. అప్పుడు వారు గాయపడిన వారికి మంచి నీరు అందిస్తున్నారు. ఆ దృశ్యాన్ని చూసి హిబ్బాన్ నవ్వుకున్నాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ సఅద్ రజికు బాణాలు అందించగా ఆ బాణాన్ని నేను ఎక్కుపెట్టి వదిలాను. అది హిబ్బాన్ కంఠంలోకి దిగిపోయింది. ఫలితముగా అతడు వెనుకకు పడిపోయాడు. అలా పడడం వలన అతని వస్త్రము ఊడిపోయింది. కాని అతని మరణాన్ని చూసి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసలం ఆనందించారు. ( అల్ అసాబా, సంపుటి 3, పుట 64, సఅద్ బిన్ మాలిక్ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1995).

సహి ముస్లింలో ఒక హదీస్ ఈ విధముగా గలదు. ఆ హదీస్‌ను గూర్చి మన నూర్ ఫౌండేషన్ వారు అనువాదం చేసిన తరువాత ఒక నోట్‌ను వ్రాసారు. ఆ నోట్ చాలా బాగుంది. ముఖ రహిత బాణము వలన ఒక భయంకర శత్రువును అంతమొందించినందుకు దేవుని ఉపకారంపై దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆనందించసాగారు. (సహి ముస్లిం సంపుటి 13, పుట 41, ప్రచురణ నూర్ ఫౌండేషన్).

మరొక కథనములో ఈ విధముగా గలదు. ఉహద్ యుద్ధం రోజున హ్రజత్ సఅద్ రజి ఒక వెయ్యి బాణాలను సంధించారు.

(రోషన్ సితారే, గులాం బారి సైఫ్ గారు సంపుటి 2, పుట 71).

హుదేబియా సంధి సందర్భములో ఒప్పంద పత్రముపై సంతకాలు చేసిన అనుచరులలో హ్రజత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి గారు ఒకరు.

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్, రాజకుమారులు హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 769)

మక్కా విజయ సందర్భములో ముహాజిర్ల మూడు పతాకాలలో ఒక పతాకం హ్రజత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి చేతిలో ఉండెను. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 105, సఅద్ బిన్ అబీ వఖాస్ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 1990).

హజ్జతుల్ విదా సమయంలో హ్రజత్ సఅద్ రజి అనారోగ్యానికి గురైనారు. ఆ విషయాన్ని తెల్పుతూ హ్రజత్ సఅద్ రజి ఇలా తెల్పినారు: మక్కాలో నేను అనారోగ్యమునకు గురైనాను. మరణం సమీపించినట్లు అనిపించింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను పరామర్శించటకు వచ్చారు. అప్పుడు నేను హుజూర్ (స)తో ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం నా వద్ద చాలా ధనం ఉన్నది. నా వారసురాలిగా నాకు ఒక్క కుమార్తెయే గలదు. నేను నా సంపదలో నుండి 2/3 వంతు దాన ధర్మాలు చేయవచ్చునా? అని ప్రశ్నించాను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అలా చేయకూడదు అని సమాధానమిచ్చారు. అప్పుడు నేను సగ భాగాన్ని దాన ధర్మాలు చేయవచ్చునా? అని మరల ప్రశ్నించగా అందుకు కూడ హుజూర్ (స) అనుమతించలేదు. అప్పుడు నేను 1/3 వంతు దాన ధర్మాలు చేయవచ్చునా? అని ప్రశ్నించగా, అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేయవచ్చును కాని ఇది కూడ చాలా ఎక్కువే అవుతుంది అని సమాధానం ఇచ్చారు. ఆపై మరల ఇలా అన్నారు. ఒకవేళ నీవు నీ సంతానాన్ని ఆర్థికముగా బలహీనలను చేసి ఇతరుల ముందు యాచకులుగా చేయుటకు బదులు నీ వారసులకు సరిపడు నంత సంపదను వారికి అప్పగించుము. ఆపై నీవు ఖర్చు చేయు ప్రతీ దానికి నీకు పుణ్యం లభిస్తుంది. చివరికి ప్రేమతో నీ భార్య నోటిలో ఒక ముద్ద అన్నం పెట్టినను పుణ్యమే లభిస్తుంది. మరల నేను ఇలా విన్నవించుకున్నాను. ఓ దైవ ప్రవక్త! సల్లల్లాహు అలైహి వసల్లం నేను ఇక ప్రస్థానం చేయలేనా? అందుకు హుజూర్ (స) ఒకవేళ నీవు ప్రస్థానం చేయలేక పోయినను దైవ ప్రీతితో నీవు చేయు సత్కార్యముల వలన నీ స్థాయి, గౌరవం పెరుగుతాయి. మరల ఇలా తెల్పినారు: నా తరువాత కూడ నీవు ప్రాణాలతోనే ఉంటావని, నీతో కొన్ని జాతుల వారు ప్రయోజనం పొందేదరని, కొందరు వ్యక్తులు నష్టాన్ని చవిచూసెదరని నాకు అనిపిస్తుంది.

(సహి బుఖారి, కితాబుల్ ఫరాయిజ్, బాబ్ మీరాసుల్ బనాత్, హదీస్ సంఖ్య 6733).

మరొక కథనములో ఈ విధముగా గలదు. అలా తెల్పిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా దుఆ చేశారు. ఓ అల్లాహ్! నా అనుచరులకు ప్రస్థానం చేయు భాగ్యమును కల్పించుము. వారిని వారి మడమలపై వెను దిరుగకుండా చూడుము.

(సహి బుఖారి, కితాబుల్ జనాయిజ్, బాబ్ రసాఅ న్నబీ సల్లల్లాహు అలైహి వసల్లం సఅద్ బిన్ ఖౌలా, హదీస్ సంఖ్య 1295).

మరొక కథనములో ఈ విధముగా గలదు. హ్రజత్ సఅద్ రజి ఈ విధముగా తెల్పినారు: నేను అనారోగ్యమునకు గురైనప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను పరామర్శించుటకు వచ్చారు. ఆపై నీవు ఏమైన వసియ్యత్ చేశావా? అని అడిగారు. అందుకు నేను చేశాను అని సమాధానం ఇచ్చాను. ఏ మేరకు వసియ్యత్ చేశావని హుజూర్ (స) ప్రశ్నించారు. అందుకు నేను నా సంపద అంతయు దైవ మార్గములో ఖర్చు చేయుదునని వసియ్యత్ చేశాను అని సమాధానం ఇచ్చాను. అందుకు హుజూర్ (స) మరి నీ సంతానానికి ఏమి మిగిల్చావు? అని ప్రశ్నించారు. అందుకు నేను వారు ధనవంతులు అని సమాధానమిచ్చాను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ మార్గంలో 10వంతు మాత్రమే వసియ్యత్ చేయమని ఆదేశించారు. హ్రజత్ సఅద్ రజి ఈ విధముగా తెల్పినారు. నేను నా మాటపైనే వాదిస్తూ ఉండగా, హుజూర్ (స) తమ మాటపైనే ఆచారించాలని ఆదేశించారు. అనగా హ్రజత్ సఅద్ రజి ఎక్కువ సంపదను దైవ మార్గములో ఖర్చు చేయాలని చూడసాగారు, కాని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అంత మొత్తంలో వద్దు తగ్గించుము అని, కేవలం 1/3 వంతు వసియ్యత్ చేసినచో చాలును అని, అది కూడ ఎక్కువయే అవుతుందని సూచించారు. (సునన్ నిసాయి, కితాబుల్ వసాయా, బాబుల్ వసియ్యత్ బిస్సలాసతి, హదీస్ సంఖ్య 3661).

మొత్తానికి విజ్ఞానవంతులు, ధార్మిక పరిజ్ఞానం గలవారు పై కథనంను అనుసరించి 1/3 వంతు మాత్రమే వసియ్యత్ చేయాలని నిర్ణయిస్తారు. (జామిఅ తిర్మిజి, అబువాబుల్ వసాయచ బాబ్ మా జాఅ ఫిల్ వసియ్యత్ బిస్సలాస్ హదీస్ 2116).

ఈ విషయమును గూర్చి హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా వివరించారు:

“మీ మీ ఖర్చులు పోగా మిగిలిన సంపద నంతయు దాన ధర్మాలు చేయమని ఇస్లాం ధర్మము ఆదేశించడం లేదనే విషయాన్ని పై హదీస్ కూడ బలపరుస్తుంది. ఈ క్రమంలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెల్పినారు: యజీఉ అహదుకుం బిమాలిహీ కుల్లిహీ యతసద్దఖు బిహీ వ యజ్‌లిసు యతకఫ్ఫఫు న్నాస ఇన్నమాస్సదఖతు అన్ జహరి ఘినన్ అనగా మీలో కొందరు మీ సంపద మొత్తమును దైవ మార్గములో అంకితం చేయుటకు తీసుకవచ్చి, మరల ప్రజల నుండి సహాయంను ఆర్జించుటకు చేతులు చాపుతారు. వాస్తవమేమనగా, ఖర్చు చేయగా మిగిలిన దానినే సద్ఖాగా చెల్లించవలెను అని తెల్పినారు. మరల హుజూర్ (స) ఈ విధముగా కూడ తెల్పినారు: ఇన్ తజర్ వ రసతక అఘ్నియాఅ ఖైరున్ మిన్ అన్ తజరహుం ఆలతన్ యతకప్ఫఫూ నన్నాస అనగా నీ వారసులను బీదవారిగా, ఇతరుల ముందు చేయి చాపువారిగా వదలడం కన్న వారిని ధనవంతులుగా వదలడం చాలా ఉత్తమం. మరల హదీస్‌లో కూడ ఈ విధముగా గలదు: హ్రజత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి తన సంపదలో 2/3 వంతు ధనమును దాన ధర్మాలు చేయుటకు అనుమతిని కోరగా హుజూర్ (స) అనుమతిని నిరాకరించారు. కాగా హ్రజత్ సఅద్ సగం ధనమును ఖర్చు చేయుటకు అనుమతిని కోరగా, అందుకు కూడ హుజూర్ (స) నిరాకరించారు. అప్పుడు హ్రజత్ సఅత్ రజి 1/3 వంతు ధనమును దాన ధర్మాలు చేయుటకు అనుమతిని కోరగా హుజూర్ (స) అనుమతిని ఇచ్చారు కాని, అది కూడ పెద్ద మొత్తమే అవుతుందని హెచ్చరించారు. ........ మొత్తానికి ఖర్చులకు పోగా మిగిలిన దానిని దాన ధర్మాలు చేయడం ఇస్లాం మరియు అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహింల ఆచరణకు వ్యతిరేకము. ఎందుకనగా అనుచరులు ఆచరణలు ఏ విధముగా ఉండేవనగా, వారిలో అనేకులు మరణించు నాటికి లక్షల రూపాయలను వారి సంతానంలో పంచిపెట్టారు. (తఫ్సీరే కబీర్ సంపుటి 2, పుట 494)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హ్రజత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి ఇలా ఉల్లేఖించారు: నేను మక్కాలో అనారోగ్యముతో బాధ పడుచున్నప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను

పరామర్శించుటకు వచ్చారు. రావడంతోనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నా ఎదపై తమ చేతిని పెట్టగా, హుజూర్ (స) చేతి చల్లదనపు సర్శను నా హృదయం గ్రహించింది. హుజూర్ (స) చేతిని నాపై ఉంచుతూ ఇలా అన్నారు: నీకు హృద్యోగ సమస్య ఉన్నది. కావున నీవు బనూ సఖీఫ్ సోదరుడైన హారిస్ బిన్ కలదా వద్దకు వెళ్ళుము, అతడు వైద్యుడు. అతనితో మదీనాకు చెందిన ఏడు అజ్వా ఖర్జూరములను వాటి గింజలతో పాటు దంచి రంగరించి ఔషదముగా నీకు త్రాపించమని చెప్పుము అని తెల్పినారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 108, సఅద్ బిన్ అబీ వఖాస్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1990)

మరొక కథనములో ఈవిధముగా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ బిన్ అవీ వఖాస్ రజికు సపరియాదలు చేయుటకై ఒక వ్యక్తిని మక్కాలో నియమించారు. ఆపై అతనికి ఒకవేళ హజ్రత్ సఅద్ రజి మక్కాలో మృతి చెందినచో వారిని మక్కాలో సమాధి చేయకుండా మదీనాకు తీసుకవచ్చి అక్కడే సమాధి చేయగలరని ఆదేశించారు.

(అత్తబ్ఖాతు లి ఇబ్నే సఅద్ , సంపుటి 3, పుట 108, సఅద్ బిన్ అబీ వఖాస్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1990).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు హజ్రత్ సఅద్ రజి వేటను గూర్చి ఈ విధముగా తెల్పినారు: " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా వేటాడే వారు కాదు. కాని హదీస్‌లలో మాత్రం హుజూర్ (స) వేటాడించేవారనే కథనాలు లభించును. ఈ క్రమంలోనే ఒక యుద్ధంలో హుజూర్ (స) హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజిను పిలిపించి, చూడు అటు నుండి జింక వెళ్ళుచున్నది, దానిని వేటాడుము అని ఆదేశించారు. హజ్రత్ సఅద్ బాణాము సంధించుచుండగా హుజూర్ (స) ప్రేమగా తమ గదుమను వారి భుజముపై పెట్టి ఓ అల్లాహ్! ఇతని బాణపు గురి తప్పకుండా చూడుము అని దుఆ చేశారు. (తఫ్సీరే కబీర్ సంపుటి 5, పుట 124)

హజ్రత్ సఅద్ రజికు అల్లాహ్ తాలా గొప్పగొప్ప భాగ్యములను అందించాడు. ఇరాక్ వారి ద్వారానే జయింపజేశాడు. ఖందఖ్ యుద్ధ సమయంలో ఒకసారి అనుచరులందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో ఏకమై ఆ గుంతలో ఒక బండరాయి వచ్చింది. ఎంత ప్రయత్నించినను అది పగలడం లేదని విన్నవించుకున్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడికి చేరుకొని సుత్తెను పట్టుకొని ఆ బండ రాయిని పగల గొట్టడం ప్రారంభించారు. ప్రతిసారి ఆ బండ రాయి ఎంతో కొంత పగులుతూ వచ్చింది. ప్రతి సారి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గట్టిగా అల్లాహు అక్బర్ అని నినాదం చేశారు. అందుకు హుజూర్(స) అనుసరణలో అనుచరులు కూడ గట్టిగా నినాదించారు. ఆ సందర్భములో ఒకసారి బండరాయిని కొట్టినప్పుడు నాకు మదాయిన్ నగర తెల్లటి కోటలు చూపించబడ్డాయి అని తెల్పినారు. హుజూర్ (స) చూసిన ఆ కోటలు హజ్రత్ సఅద్ రజి చేతుల మీదుగా జయించబడ్డాయి. (రోషన్ సితారే, సంపుటి 2, పుట 79)

అరబ్ చుట్టు ప్రక్కల రెండు శక్తివంతమైన రాజ్యాలు ఉండేవి. వాటిలో ఒకటి కిస్రా అనగా ఈరాన్ రాజ్యము కాగా, మరొకటి ఖైసర్ అనగా ఈజిప్ట్ రాజ్యాము. ఇరాక్‌కు చెందిన అధిక భూభాగము ఈరాన్ రాజ్యాధికారంలో ఉండేవి. వారి రాజమందిరాలు మదాయిన్ అనే ప్రాంతంలో ఉండేవి. మదాయిన్ ఖాదిసియ, నహావంద్ మరియు జలులా వంటి గొప్ప గొప్ప యుద్ధాలు హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి ఆధ్వర్యంలో జరిగాయి.

మదాయిన్ గూర్చి చెప్పదలచినచో ఇరాక్‌లోని బగ్దాద్ నగరానికి కొంత దూరంలో దక్షణ దిక్కున దజ్‌లా అనే నది ప్రవహిస్తూ ఉంటుంది. ఆ నది ప్రక్కనే ఒక నగరం ఉండేది. అలా ఆ నగరంతో పాటు మరికొన్ని నగరాలు చుట్టు ప్రక్కల వెలిసాయి. అందుకే అరబ్‌లు ఆ నగరాలను మదాయిన్ అని పిలుచుకోసాగారు. మదాయిన్ అనగా అనేక నగరాల కలయిక అని అర్థం.

ఖాదిసియా కూడ ఇరాక్‌కు చెందిన ఒక నగరమే. ఆ నగరంలోనే ముసల్మానులు ఫార్సీయుల మధ్య భీకరయుద్ధం జరిగింది. ఆ యుద్ధాన్నే ఖాదిసియా యుద్ధం అని పిలుస్తారు. నేడు ఈ ఖాదిసియా నగరం కూఫా నగరానికి సుమార్ 15 మైళ్ళ దూరంలో ఉన్నది.

నహావంద్ : ఈ నగరం ఈరాన్‌లోని ప్రముఖ నగరాలలో ఒకటి. ఈ నగరం ఈరాన్‌కు చెందిన హందాన్ అనే రాష్ట్ర రాజదాని అయినా హందాన్ నుండి సుమారు 70 కిలోమీటర్ల దూరంలో దక్షణ దిక్కున గలదు.

జలూలా: ఈ నగరం ఇరాక్‌కు చెందిన ఒక నగరం. ఇది కూడ దజ్‌లతుల్ అయ్‌మన్ అనే నది పరివాహక ప్రాంతంలోనే గలదు. ఈ ప్రాంతంలోనే ముసల్మానులు ఫార్సీయులు యుద్ధం చేశారు. ఈ నగరానికి ఆ పేరు రావడానికి గల కారణం ఆ యుద్ధంలో ఈరానీయులు అసంఖ్యాకముగా మరణించడం వలన వారి శవాలు అక్కడే గుట్టలు గుట్టలుగా పడి ఉండేవి.

హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ కాలంలో ముసల్మానుల ఆధీనంలో ఉన్నటు వంటి ఇరాక్ ప్రాంతాన్ని ఆక్రమించుటకు ఈరానీయులు పదే పదే ప్రయత్నాలు చేస్తూండగా ఈరాన్ సరిహద్దు ప్రాంతాలపై దాడులు చేయడానికి హజ్రత్ ముస్నాన బిన్ హారిస అనుమతి కోరగా, హజ్రత్ అబూబకర్ రజి అనుమతినిచ్చారు. ఆపై హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్‌కు ఒక పెద్ద సైన్యాన్ని ఇచ్చి వారికి సహాయాన్ని అందించుటకు పంపించారు. కాని అంతలోనే సిరియా నుండి హజ్రత్ అబూ ఉబైదహ్ రజి తమ సహాయార్థం సైన్యాన్ని పంపించగలరని ఖిలాఫత్ సన్నిధిలో విన్నవించుకోగా హజ్రత్ అబూబకర్ రజి వారి సహాయం కొరకు హజ్రత్ ఖాలిద్‌బిన్ వలీద్ రజిను సిరియాకు చేరుకొమ్మని ఆదేశించారు. అందుకు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి హజ్రత్ ముస్నానను తమ ఉత్తరాధికారిగా నియమించి సిరియా వెళ్ళారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి ఇరాక్ నుండి బయలు దేరగానే ఆ యుద్ధం చల్లబడింది. హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్‌ను అధిష్టించగానే ఇరాక్ యుద్ధం వైపు శ్రద్ధ కనబర్చారు. అప్పటి వరకు హజ్రత్ ముస్నాన బువాయిబ్ మరియు ఇతర యుద్ధాలు చేసి శత్రువులను ఓడిస్తూ ఇరాక్‌లోని చాలా ప్రాంతాలను జయించారు. ఆ కాలంలో ఇరాక్ కిస్రా రాజ్యాధికారంలో ఉండేది. ఫలితముగా ఈరానీయులకు ముసల్మానుల యుద్ధ శక్తి సామర్థ్యాలు తెలిసాయి, ఆపై వరుస విజయాలను చూసి వారి కన్నులు తెరుచుకున్నాయి. అప్పుడు వారు వారి రాజకుమారి అయినా పౌరానే దుక్త్‌ను సింహాసం నుండి దించి ఆ స్థానంలో కిస్రా రాజ వంశీయుడైన యజీద్ గర్ద్‌ను సింహాసంపై కూర్చోబెట్టారు. అతడు రాజరిక బాధ్యతలు స్వీకరిస్తూనే ఈరాన్ రాజ్యపు అని రంగాల సైన్యాధ్యక్షులను సమావేశ పర్చాడు. రాజ్యం మొత్తంలో ముసల్మానులకు వ్యతిరేకముగా ప్రతీకార జ్వాలలను ఉసిగొలిపాడు. ఆ పరిస్థితులలో హజ్రత్ ముస్నాన తప్పని పరిస్థితులలో అరబ్ సరిహద్దుల నుండి వెనుకకు జరిగాడు. హజ్రత్ ఉమర్ రజి ఈ పరిస్థితులను గూర్చి తెలియగానే అరబ్ నలుమూలలకు ఉత్సాహాన్ని ఉరకలెత్తించే ప్రసంగీకులను పంపించారు. కిస్రాతో పోరాడుటకు ముసల్మానులు సిద్ధముగా ఉండాలని హితబోధ చేశారు. ఆ ప్రసంగాల ఫలితముగా అరబ్ ప్రజలందరిలో అంతులేని ఉత్సాహం పెల్లుబికింది. నలువైపుల నుండి ఇస్లాం కొరకు ప్రాణ త్యాగాలు చేయుటకు తమ ప్రాణాలను లెక్క చేయకుండా ఖిలాఫత్ సన్నిధికి చేరుకున్నారు. ఈ సైన్యానికి ఎవరిని అధ్యక్షులను చేయాలని? హజ్రత్ ఉమర్ రజి సంప్రదింపులు జరిపారు. ప్రజల అభిప్రాయాల మేరకు హజ్రత్ ఉమర్ రజి స్వయముగా ఆ సైన్యానికి అధ్యక్షత బాధ్యతలను చేపట్టుటకు సిద్దపడ్డారు. కాని హజ్రత్ అలీ రజి మరియు ఇతర గొప్ప గొప్ప అనుచరులు కూడ ఈ అభిప్రాయాన్ని వ్యతిరేకించారు. అలా జరుగకుండా అడ్డుకున్నారు. ఈ బాధ్యతల కొరకు హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి పేరును ప్రస్తావించడం జరిగింది. అప్పుడు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి నిలబడి ఓ అమీరుల్ మోమినీన్! ఈ సైన్యానికి సరైన అధ్యక్షుడు నా దృష్టిలో ఒకరు ఉన్నారు అని విన్నవించుకోగా, హజ్రత్ ఉమర్ రజి ఎవరు ఆ వ్యక్తి? అని ప్రశ్నించారు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఆ వ్యక్తి హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి అని సమాధాన మిచ్చారు. ఆ పేరు వినగానే ప్రజలందరు హజ్రత్ సఅద్ రజి విషయంలో ఏకాభిప్రాయానికి వచ్చారు. హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ సఅద్ రజిను గూర్చి ఇన్నవు రజులున్ షుజాఉన్ రామిన్ అనగా నిశ్చయముగా అతడు ఒక గొప్ప ధైర్యవంతుడు, నిర్భయుడు, అరుదైన విల్లుకారులలో ఒకరు

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

అని కొనియాడారు. హజ్రత్ ముస్నాన కూఫా మరియు వాసిత్ అనే నగరాల మధ్య ఉన్నటు వంటి జికార్ ప్రాంతంలో 8 వేల వీరులైన సైనికులతో హజ్రత్ సఅద్ రజి సైన్యం కోసం ఎదురు చూస్తూ ఉన్నారు. కాని అప్పటికే దేవుని నుండి పిలుపు రావడం వలన హజ్రత్ ముస్నాన మృతి చెందారు, వారి సోదరుడైన హజ్రత్ ముఅన్నాను సైన్యాధ్యక్షుడిగా ప్రకటించారు. మార్గదర్శకాల మేరకు హజ్రత్ ముఅన్నా హజ్రత్ సఅద్ రజిను కలిసి, హజ్రత్ ముస్నాన సందేశాన్ని అందించారు. హజ్రత్ సఅద్ రజి తమ సైన్య శక్తి సామర్థ్యాలను పరిశీలించుకోగా ముప్పై వేల సైన్యం గలదని నిర్ధారణకు వచ్చారు. హజ్రత్ సఅద్ రజి సైన్యాన్ని క్రమబద్ధీకరించారు. సైన్యాన్ని కుడి భాగ సైన్యంగా, ఎడమ భాగ సైన్యంగా వేరు చేసి ఆయా సైన్యాలకు వేరు వేరు నాయకులను నిర్ణయించారు. అలా ముందుకు కొనసాగి ఖాదిసియాను చుట్టు ముట్టారు. ఈ ఖాదిసియా యుద్ధం హిజ్రి 16వ సంవత్సరము చివరిలో జరిగింది. శత్రువు సైన్యం 2 లక్షల 81 వేలు గలదు. పైగా వారి సైన్యంలో ముప్పై ఏనుగులు కూడ గలవు. ఈరాన్ సైన్యాధ్యక్షుడిగా రుస్తం వ్యవహరించ సాగెను. హజ్రత్ సఅద్ రజి శత్రువులను ముందుగా ఇస్లాం వైపు ఆహ్వానించారు. ఇందుకోసం వారు రజి హజ్రత్ ముఘైరాహ్ బిన్ షుఅబ రజిను పంపినారు. అందుకు రుస్తం వారితో మీరు కటిక పేదవారు, అందుకే మీ పేదరికాన్ని తరిమి కొట్టడం కోసం ఇలా వ్యవహరిస్తున్నారు. కావున మీకు సరిపడునంత సంపదను మేము ఇస్తాము. ఇవన్ని వదిలివేయుము అని సమాధానమిచ్చెను. అందుకు హజ్రత్ ముఘైరహ్ రజి మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సందేశాన్ని స్వీకరించాము. కావున మీరు ఈ సందేశాన్ని స్వీకరించినచో మీకు మేలు కల్గును. లేనిచో యుద్ధం మొదలవుతుంది. విజయం మాకా లేకా మీకా అనే విషయాన్ని ఖడ్గాలే తేలుస్తాయి అని సమాధానం ఇచ్చారు. ఈ సమాధానం వలన రుస్తం ముఖం ఆగ్రహంతో ఎర్రగా మారింది. ఎందుకనగా వారే తొందర పడ్డారు, వారే యుద్ధం చేయాలని తలిచారు. హజ్రత్ ముఘైరహ్ రజి రుస్తంతో మేము మీతో యుద్ధం చేయాలని చూడడం లేదు. మేము కేవలం ఇస్లాం సందేశాన్ని మీకు అందించుటకు ప్రయత్నిస్తున్నాము. ఒకవేళ మీరు యుద్ధాన్నే కోరుకుంటున్నచో యుద్ధం ప్రారంభమగును. ఆ తరువాత ఖడ్గాలే తీర్పునిస్తాయి అని చెప్పారు. మొత్తానికి రుస్తం విగ్రహారాధకుడు కావున అతని ముఖం ఆగ్రహంతో ఎర్రగా మారిపోయింది. ఆపై ఆవేశంతో రుస్తం హజ్రత్ ముఘైరహ్ రజితో " సూర్యచంద్రుల ప్రమాణం! రేపు సూర్యోదయం కాకముందే మా సైన్యం మిమ్ములను నామ రూపాలు లేకుండా చేస్తుంది" అని హెచ్చరించాడు. అందుకు హజ్రత్ ముఘైరహ్ రజి లా హౌలా వలా ఖువ్వత ఇల్లా బిల్లాహి సర్వశక్తి సామర్థ్యములన్నింటికి కేంద్రం, మూలం అల్లాహ్‌యే అని తెల్పుచూ అక్కడి నుండి లేచి తమ గుర్రముపై కూర్చొని హజ్రత్ సఅద్ రజికు వద్దకు చేరుకొనెను. అవిశ్వాసులకు ముందుగా ఇస్లాం సందేశాన్ని అందించండి అని హజ్రత్ సఅద్ రజికు హజ్రత్ ఉమర్ రజి నుండి సందేశం అందినది. ఆ సందేశం మేరకు హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి ఒక బృందాన్ని ఏర్పాటు చేసి ఆ బృందంలో ఒక ప్రముఖ కవి, గుర్రపు స్వారిలో ఆరి తేరిన హజ్రత్ అమర్ బిన్ మఅది కరిబ్ రజిను మరియు హజ్రత్ అష్ అస్ బిన్ ఖైస్ కిందయి రజిలను చేర్చుతూ ఆ బృందాన్ని సాగనంపారు. ఈ క్రమంలో రుస్తం ఆ బృందానికి ఎదురుపడి మీరు ఎక్కడికి వెళ్ళుచున్నారు? అని ప్రశ్నించగా బృంద సభ్యులు మీ రాజు వద్దకు రాయభారంను అందించుటకు వెళు ళ్ళుచున్నామని సమాధాన మిచ్చారు. అలా రుస్తం మరియు బృంద సభ్యుల మధ్య వివరణాత్మకమైన సంభాషణలు జరిగాయి. బృంద సభ్యులు రుస్తంతో మీ రాజ్యాన్ని మేము జయిస్తామని మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మాకు భవిష్యవాణి చేశారు అని తెలుపగా, రుస్తం వెంటనే ఒక తట్టా మట్టిని తెప్పించి ఇదిగో మా రాజ్యం దీనిని మీ తలపై పెట్టుకొని వెళ్ళండి అని హేళన చేశాడు. హజ్రత్ అమర్ బిన్ మఅది కరిబ్ రజి త్వరత్వరగా లేచి మట్టితో కూడిన తట్టను తమ ఒడిలో వేసుకొని అక్కడి నుండి బయలుదేరారు. ఆపై వెళ్ళుతూ వెళ్ళుతూ మనం విజయం సాధిస్తామని చెప్పడానికి ఇదొక నిదర్శనం , వారి రాజ్యం మన ఆధీనంలోకి వచ్చింది అని తమ తోటివారికి నచ్చజెప్పుతూ బయలు దేరారు. ఆ తరువాత వారు ఈరాన్ చక్రవర్తి వద్దకు వచ్చి ఇస్లాం సందేశాన్ని అందించారు. అందుకు ఆ చక్రవర్తి చాలా ఆగ్రహాన్ని ప్రదర్శించాడు. ఆపై మీరు రాయబారులు కానిచో ఇక్కడే మిమ్ములను హతమార్చేవాడిని, ఇక్కడి నుండి వెళ్ళిపోండి అని అరిచాడు. అంతేగాకా ఆ బృంద సభ్యులకు బుద్ధి చెప్పాలని రుస్తంను ఆదేశించాడు. గురువారం మధ్యాహ్నం జొహర్ నమాజ్ తరువాత యుద్ధం శంఖారావం మ్రోగింది. హజ్రత్ సఅద్ రజి మూడు సార్లు అల్లాహు అక్బర్ అని నినాదం చేశారు. నాలుగవ నినాదంతో యుద్ధం ప్రారంభమైనది. హజ్రత్ సఅద్ రజి అనారోగ్యముగా ఉన్నప్పటికి యుద్ధ మైదానంలో ఉజైబ్ అనే మంచెపై కూర్చొని సైన్యానికి మార్గదర్శకాల నిచ్చారు.

(రోషన్ సితారే, గులాం బారి సైఫ్ గారు సంపుటి 2, పుట 79–82) (అట్లస్ ఫుతూహాతే ఇస్లామియా పుట 81, 100, 118, 126) (ముఅజముల్ బల్దాన్ సంపుటి 4, పుట 333, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ ).

ఈ విషయాన్ని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ విధముగా తెల్పినారు: హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో ఖసర్ పర్వేజ్ మనుమడు యజిద్ జజిద్ చక్రవర్తిగా ఎన్నుకోబడిన తరువాత ఇరాక్‌లో ముసల్మానులకు వ్యతిరేకముగా విస్తృత స్థాయిలో యుద్ధ సన్నాలు ప్రారంభమైయ్యాయి. అందుకు వారిని ఎదురించడం కోసం హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి ఆధ్వర్యంలో ఒక సైన్నాన్ని పంపారు. హజ్రత్ సఅద్ రజి యుద్ధం కొరకు ఖాదిసియా ప్రాంతాన్ని ఎంచుకున్నారు. ఆపై హజ్రత్ ఉమర్ రజికు ఆ ప్రాంత వివరణలతో కూడిన చిత్రాన్ని పంపారు. హజ్రత్ ఉమర్ రజి కూడ ఆ ప్రాంతాన్ని ఇష్టపడ్డారు. ఆపై " మీరు ఈరాన్ చక్రవర్తితో యుద్ధం ప్రారంభించుటకు ముందు ఒక ప్రతినిధి బృందాన్ని ఈరాన్ చక్రవర్తి వద్దకు పంపి వారికి ఇస్లాం సందేశాన్ని అందిచడం నీ ప్రధాన బాధ్యత " అని వ్రాసారు. ఈ క్రమంలోనే వారు రజి యజిద్‌జజిద్‌ను కలవడం కొరకు ఒక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం యజిద్ జజిద్ దర్బార్‌కు చేరుకోగా, ఆ రాజు "వీరు ఇక్కడికి ఎందుకు వచ్చారో తెలుసుకొమ్మని" తన అనువాదకుడిని అడిగాడు. ఆ అనువాదకుడు ప్రశ్నించగా ఆ బృంద నాయకుడైన హజ్రత్ నుఅమాన్ బిన్ ముఖర్రిన్ లేచి నిలబడి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ ఉద్దేశంను గూర్చి తెలియజేస్తూ, మా ప్రవక్త (స) గారు ఇస్లాం ధర్మమును వ్యాపింపజేయాలని, ప్రపంచీకులందరిని సత్య ధర్మంలో చేరునట్లు చూడాలని మమ్ము ఆదేశించారు. కావున ఆ ఆదేశం మేరకు మేము ఇక్కడి వచ్చాము, మీరు కూడ ఇస్లాంను స్వీకరించమని ఆహ్వానిస్తున్నాము అని సమధాన మిచ్చారు. యజ్‌ద్ జర్‌ద్ ఆ సమాధానమును వినగానే పట్ట రాని కోపానికి గురై, మీది ఆటవిక జాతి, మృతభక్షకజాతి. ఆకలి ఆర్తనాధాలు మిమ్ములను యుద్దానికి ప్రేరేపించినచో మీరందరు సంతృప్తిగా జీవించునంతటి ధనధాన్యములను అనుగ్రహించెదను అని దుయ్యబట్టెను. వాస్తవానికి యుద్ధ సన్నహాలు వారే మొదలు పెట్టారు కాని తిరిగి ముసల్మానలనే దోషులుగా చిత్రీకరిస్తున్నాడు. మొత్తానికి మరల ఇలా అన్నాడు. మీకు తోడుకొనుటకు బట్టలను కూడ ఇస్తాను. సమాగ్రిని ఇస్తాను వాటిని తీసుకొని మీరు మీ దేశానికి తిరిగి వెళ్ళిపోండి. సరిహద్దులపై కూర్చొని మీ దేశాన్ని కాపాడుకొనుటకు ప్రయత్నిస్తున్నారు. ఆ ప్రయత్నాన్ని విరమించుకోండి, నేను ఆయా ప్రాంతాలను ఆక్రమించుకోవాలని చూస్తున్నాను. కావున నన్ను ఆక్రమించుకోనివ్వండి, మీరు మాతో పోరాడి మీ ప్రణాలను ఎందుకు పోగొట్టు కుంటారు అని గర్వముతో అన్నాడు. అతని మాటలు పూర్తి కాగానే ఇస్లామీయ బృంద నాయకుల నుండి హజ్రత్ ముఘైరహ్ బిన్ జురారహ్ రజి లేచి నిలబడి ఇలా అన్నారు. మీరు మా గురించి చెప్పిన దంతయు నిజమే. మేము నిజానికి కూడ ఒక ఆటవిక జాతికి, మృతభక్షజాతికి చెందినవారమే. పాములను తేల్లను, దోమలను, బల్లులను కూడ తినేవారము. కాని అల్లాహ్ తాలా మాపై తన అనుగ్రహాన్ని చూపాడు. మా మార్గదర్శనం కొరకు తన సందేశ హరుడిని మాలో అవతరింప జేశాడు. మేము వారిని విశ్వసించాము. మేము వారి ఆదేశాలను పాటించాము. దాని ఫలితముగా మాలో ఒక నూతన ఒరవడి మొదలైనది. మీరు ప్రస్తావించిన చెడు గుణాలు, అలవాట్లు ప్రస్తుతం మాలో లేవు. ఇకపై మేము ఎలాంటి అత్యాశలకు లొంగేది లేదు. మీతో మా యుద్ధం ప్రారంభమైనది. యుద్ధ మైదానంలోనే తీర్పు వెలువడును. ప్రాపంచిక సిరి సంపదలు, కోరికలు మమ్ము మా సంకల్పాల నుండి దూరం చేయలేవు అని సమాధానం ఇచ్చారు. యజ్‌ద్ జర్‌ద్ ఈ సమాధానం విని ఇంకా ఆవేశానికి లోనైయ్యాడు. అతడు ఒక భటుడిని పిలిచి అతనితో మట్టి నింపిన ఒక బస్తాను తెప్పించి నేను ఆశచూపిన వాటిని మీరు తిరస్కరించినందున ఈ మట్టి బస్తా తప్ప ఇక మీకు మిగిలింది ఏమియు లేదని హేళన చేస్తూ ఇస్లామీయ బృంద

| **ఇమామ్ వాఖ్యములు** | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda,
Dist: West Godawari (Andhra Pradesh)

సభ్యుల నాయకుడిని దగ్గరికి రమ్మనెను. అందుకు ఆ అనుచరుడు ఎంతో వినయంగా ముందుకు వెళ్ళి తన తలను వంచి మట్టి బస్తాను తన వీపుపై ఎత్తుకున్నాడు. వెంటనే వారు అక్కడి నుండి ప్రక్కకు తప్పుకొని ఆ రాజ దర్బార్‌లో నుండి వేగంగా బయటకు వెళ్ళుచూ తన మిత్రులతో గట్టిగా ఇలా అన్నారు. నేడు ఈరాన్ చక్రవర్తియే తన రాజ్యపు మట్టిని తన స్వహస్తాలతో మనకు అప్పగించాడు. పదండి అని అంటూ గుర్రాలపై స్వారి చేస్తూ అక్కడి నుండి వేగంగా వెళ్ళిపోయారు. ఆ చక్రవర్తి వారి మాటలు విని భయభ్రాంతులకు గురైనాడు. ఆపై దర్బార్‌లో ఉన్నవారితో వెళ్ళి ఆ మట్టి బస్తాను తిరిగి తీసుక రండి అని ఆదేశించాడు. ఆపై నేను నా స్వహస్తాలతో నా రాజ్యపు మట్టిని వారికి అప్పగించాను. ఇది చాలా చెడు శకునం అని చింతించ సాగెను. కాని అప్పటికే అనుచరులు గుర్రాలపై స్వారి చేస్తూ చాలా దూరం వెళ్ళిపోయారు. కాని చివరికి వారు అన్నట్లుగానే జరిగింది. కొన్ని సంవత్సరాల తరువాత ఈరాన్ రాజ్యమంతయు మెల్లమెల్లగా ముసల్మానుల ఆధీనంలోకి వచ్చింది. ఇంత గొప్ప మార్పు ముసల్మానులలో ఎందుకు కల్గింది?. ఎందుకనగా ఖుర్ఆన్ బోధనలు వారి గుణగణాలు వారి అలవాట్లలో ఒక విప్లవాన్ని సృష్టించాయి. వారి గత జీవితంపై ఒక మరణం ఆవహించింది. వారిని ఉన్నత గుణగణాలు గలవారిగా, ఉన్నత సత్ర్పవర్తన గలవారిగా తీర్చిదిద్దింది. దాని ఫలితముగా వారు ప్రపంచంలో ఇస్లాంను వ్యాపింప జేయువారైనారు. ఇస్లాం బోధనలకు అనుగుణముగా నడుచుకుంటూ స్వచ్ఛమైన ముసల్మానులుగా తీర్చిదిద్దబడ్డారు. ఏ భయం, భ్రాంతి, ఏ అధికారం వారిని పిరికి వారిని చేయలేక పోయాయి.

(తఫ్సీరే కబీర్ సంపుటి 6, పుట 204-205)

మొత్తానికి వారి ప్రస్తావన ఇంకా మిగిలియున్నది. ఇన్షా అల్లాహ్ తాలా తరువాత జుమాలో ప్రస్తావించెదను.

నేడు కూడ కొందరి పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు చదివింతును. వీటిలో మొదటి జనాజ గౌ॥ బుష్రా అక్రమ్ గారిది. వీరు ముహమ్మద్ అక్రమ్ బాజ్వ నాజిర్ తాలీముల్ ఖుర్ఆన్ వ వఖ్ఫె ఆర్జి పాకిస్తాన్ గారి సతీమణి. వీరు 25 మార్చి 2020 తేదీన 66 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా అలైహి రాజివూన్. పరిస్థితుల వలన అప్పుడు జనాజ చదవలేక పోయాము. అల్లాహ్ తఆలా కృపానుసారము వీరు వసియ్యత్ చేశారు. వీరికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె వున్నారు. బుష్రా అక్రమ్ గారు తమ భర్త గౌ॥ ముహమ్మద్ అక్రమ్ బాజ్వ గారితో కలిసి 15 సం॥లు లైబేరియాలో నివాసమున్నారు. అప్పుడే సదర్ లజ్న ఇమాఇల్లాహ్ లైబేరియాగా సేవలందించారు. లైబేరియాలో అంతర్గత పోరు సందర్భమున 15 రోజుల వరకు తమ భర్త, పిల్లలతో కలిసి ఆర్మీ బేరిక్స్‌లో బంధించబడ్డారు. ముహమ్మద్ అక్రమ్ బాజ్వ గారిట్లు వ్రాశారు. ఒక జీవిత సమర్పితునితో అనగా అక్రమ్ గారితో 37 సంవత్సరముల కాలము ఎంతో సహనము, విధేయత, విశ్వసనీయతతో జీవితము గడిపారు. ప్రత్యేకంగా నేను లైబేరియాలో ముబల్లిఘ్‌గా వున్నప్పుడు అమీర్‌గా కూడ వుంటిని. అప్పుడు 23 సంవత్సరముల పాటు నాకు శిక్షణ, ప్రచార కార్యక్రమాలలో సహకారంగా వున్నారు. అతిథులకు మర్యాదలు చేయుటతో పాటు ఇతర జమాఅత్ సమస్యలలో చేదోడు వాదోడుగా వున్నారు. సదర్ లజ్న ఇమాఇల్లాహ్ లైబేరియాగా కూడ సేవలందించు అనుగ్రహము పొందారు. లైబేరియాలో మృతురాలు 15 సంవత్సరములు వున్నారు. చాలా సార్లు మలేరియా, టైఫాడ్ జ్వరము సోకినను వారు ఎంతో ఓర్పుతో నాకు తోడుగా వున్నారు. మృతురాలు తమ ఇద్దరు పిల్లలకు ఎంతో చక్కగా శిక్షణనిచ్చారు. అల్లాహ్ తఆలా కృపానుసారము ఇద్దరు ఎంతో విశ్వాసముతో జమాఅత్‌తో ముడిపడి వున్నారు. ఒక జీవిత సమర్పితులు మన్సూర్ అహ్మద్ గారు అక్కడ ఇప్పుడు అనాథల పాఠశాలకు ప్రిన్సిపాల్‌గా వున్నారు. వారిట్లు వ్రాసిరి. నేను ఒంటరిగా వున్నంత వరకు నన్ను తమ గృహములో వుంచుకొని వరుసగా మూడు సంవత్సరముల వరకు ఆతిథ్యమిచ్చారు. పిల్లల వలె, కుమారుల వలె నన్ను పెట్టుకున్నారు. అల్లాహ్ తఆలా వారి సంతానమునకు వారి దుఆల వారసులుగా చేయునుగాక! వారి పుణ్యములను కొనసాగించుటకు అనుగ్రహించుగాక! క్షమించి కరుణామయతో వ్యవహరించు గాక!

రెండవ జనాజ ఇఖ్బాల్ అహ్మద్ గారిది. ఇఖ్బాల్ అహ్మద్ నాసిర్ గారు పీర్‌కోటి అనగా కరోండి జిల్లాకు చెందినవారు. 14 జూలై 2020 తేదీన 82 సంవత్సరముల వయసులో వీరు మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా అలైహి రాజివూన్. వీరి కుమారుడు అక్బర్ అహ్మద్ తాహిర్ గారు బుర్కీనాఫాసులో ముబల్లిఘ్‌గా వున్నారు. వారిట్లు వ్రాసిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులైన గౌ॥ నూర్ ముహమ్మద్ గారి కుమారులు వీరు. అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరుల కుమారులు. మియాఁ ఇమామ్ దీన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరుని మనుమలు. ఇలాగే మియాఁ పీర్ ముహమ్మద్ గారు, గౌ॥ హాఫిజ్ ముహమ్మద్ ఇస్‌హాఖ్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరుని సోదరుని కుమారులు. ఈ మృతుడు జమాఅత్ కార్యక్రమాలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొనేవారు. చాలా సుదీర్ఘ కాలము వరకు వీరు ఆర్థిక కార్యదర్శిగా సేవలందించారు. అన్సారుల్లాహ్ జయీమ్‌గా కూడ వున్నారు. ఇమాముస్సలాత్ కూడ వుండిరి. మురబ్బి అత్ఫాల్‌గా సైతం సేవలందించారు. ఒక డబ్బాలో డబ్బులు విడిగా పెట్టినట్లు నేను బాల్యములో చూచితిని. నేను అడగగా ఇట్లు తెలిపిరి. చందా డబ్బులను నేను వెంట వెంటనే విడిగా పెట్టుతాను. తద్వారా నిర్ణీత సమయములో చెల్లించగలను. చాలా ఉత్సాహము, స్ఫూర్తితో ప్రచారము చేసేవారు. వారి వలన చాలా మంది సత్కార్యులు జమాఅత్‌లో చేరారు. దుఆలు చేసేవారు, నమాజ్, ఉపవాసములను క్రమం తప్పకుండా ఆచరించేవారు. వీరు బుర్కీనాఫాసూలో నివాసముండేవారను. అందుకే నేను చాలా గట్టిగా పట్టుబట్టినందుకు 2016 సం॥లో వీరు బుర్కీనాఫాసు వచ్చారు. ఆ పర్యటనలో జరిగిన సభలు, ఇజ్తిమాలన్నిటిలో వారు పాల్గొన్నారు. ఎంతో ఉత్సాహముతో నినాదములు చేసేవారు. సభికులను చాలా మంచిగా ఉత్సాహపరిచేవారు. తద్వారా మనశ్శాంతి పొందారు. ఎందుకనగా పాకిస్తాన్‌లో సుదీర్ఘ కాలము నుండి జమాఅత్ జల్సపై ఆంక్షలు విధించబడి వున్నవి. వారి మనసులో ఒక దాహముండెను. వారు తమ భార్య బషీరహ్ బేగం, ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలను తమ గుర్తుగా వదిలినారు.

అమీర్ మిష్నరి ఇంచార్జి బుర్కీనా ఫాసూ ఇట్లు వ్రాశారు. అక్కడ బుర్కీనాఫాసులో ఫ్రెంచ్ భాష మాట్లాడుతారు. కనుక వీరు అక్కడికి వచ్చినప్పుడు భాష ఒక సమస్యగా మారినది. కాని వారి ప్రేమ భాష ప్రతి ఒక్కరికి అర్థమయ్యేది. వారు ప్రతి ఒక్కరిని ఎంతో ఆప్యాయంగా కలిసినందున అందరు వారికి ముగ్ధులైపోయేవారు. వారు మృతిచెందినప్పుడు అక్కడి ప్రజలు ఎంతో ప్రేమపూర్వకముగా వారిని స్మరించుకున్నారు. ఇంకా ఇట్లు వ్రాసిరి. ఇక్కడి జాతీయ ప్రచురణ కార్యదర్శి బాపీనా గారు వారి చిత్రమును పంపుతు వారి మరణము తర్వాత వారిక్కడ బుర్కీనాఫాసులో వున్నప్పుడు వారిని ఒక గొప్ప నిజమైన అహ్మదీగా పొందామని వ్రాశారు. అల్లాహ్ తఆలా వీరిని క్షమించి కరుణించుగాక! వారి దుఆలకు వారి సంతానమును వారసులుగా చేయుగాక! అక్కడ మురబ్బిగా వున్న వారి కుమారుడు జనాజలో పాల్గొనలేక పోయారు.

మూడవ జనాజ గులాం ఫాతిమా ఫహ్మీదహ్ గారిది. వీరు ముహమ్మద్ ఇబ్రాహీమ్ గారి సతీమణి. మూలియాఁ జిల్లా కోట్లీ పాకిస్తాన్ కశ్మీర్ నివాసురాలు. 18 జూలై 2020 తేదీన 72 సం॥ల వయసులో సుదీర్ఘ కాలము అనారోగ్యానికి గురై మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా అలైహి రాజివూన్. 1944 సం॥లో వారి తండ్రి బైఅత్ చేసిరి. వారి పేరు నేక్ ముహమ్మద్ ఉర్ఫ్ కాలే ఖాన్. బైఅత్ చేయకముందు వారొక స్వప్నము ఇట్లు చూసిరి. నేను ఒక పుణ్యాత్ముణ్ణి కలవడానికి పోతున్నాను. ఆ పుణ్యాత్ముణ్ణి చూడగానే నేను వారిని ఆలింగనము చేసుకున్నాను. కాలేఖాన్ మీరెప్పుడు మా వద్దకు వస్తున్నారు? అని పుణ్యాత్ములు అడిగిరి. నేను రానే వచ్చాను అని కాలేఖాన్ గారు సమాధానమిచ్చారు. ఒక వ్యక్తి దగ్గర హజ్రత్ ఖలీఫా సాని గారి చిత్రమును చూడగానే వారు గుర్తు పట్టిరి. ఈ పుణ్యాత్ముణ్ణే నేను స్వప్నములో చూశానని అనిరి. కావున వారు ఉత్తరము ద్వారా బైఅత్ చేసిరి. వారు బైఅత్ చేసిన తర్వాత నా బైఅత్ కూడ చేయించండని వారి భార్య కోరెను. ఇలా ఆమె కూడ బైఅత్ చేశారు. ఇద్దరు భార్యాభర్తలు చాలా వినమ్రులు. ఇప్పుడు మృతి చెందిన ఫహ్మీద ఫాతిమా గారిపై వారి శిక్షణ ప్రభావమున్నది. వీరు కూడ ఐదు పూటల నమాజ్, తహజ్జుద్ క్రమం తప్పకుండా చదివేవారు. ప్రతి రోజు పవిత్ర ఖుర్ఆన్ పఠించేవారు. రాత్రి తరచుగా లేచి అల్లాహ్ ఆస్థానములో రోధిస్తుండగా వారి పిల్లలు చూశారు. స్త్రీలకు అనుమతి వున్నప్పుడు వారు జుమా నమాజ్ సలుపుటకు ఒక గంట ముందే మస్‌జిద్‌నకు వెళ్లిపోయేవారు. అలా నవాఫిల్, దుఆలలో సమయము గడిపేవారు. చాలా ధైర్యశాలి, సహనశీలురు. వారి భర్త 1965, 1971 యుద్ధములలో రెండు సార్లు బంధించబడ్డారు. మొదటిసారి చాలా కాలము వరకు వారి భర్త బ్రతికి వున్నారని తెలియనే తెలియలేదు. వారు అమరులైనారని భావించిరి. కావున పరోక్ష అంత్యక్రియ ప్రార్థన సైతం చదివారు. కాని భర్త బ్రతికే వున్నారని వారు నమ్మేవారు. తుదకు అల్లాహ్ తఆలా కరుణించగా వారి భర్త విడుదలై తిరిగి వచ్చారు. మృతురాలు తమ జ్ఞాపకార్థం భర్త గౌ॥ ముహమ్మద్ ఇబ్రాహీమ్ గారితో పాటు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలను వెనుక వదిలినారు.

ముగ్గురు కుమారులు జీవిత సమర్పితులు. ముహమ్మద్ జావేద్ గారు జేంబియాలో ముబల్లిఘ్‌గా సేవలందించు అనుగ్రహము పొందుతున్నారు. తల్లి మృతిచెందినప్పుడు పాకిస్తాన్ వెళ్లలేకపోయారు. అల్లాహ్ తఆలా మృతురాలిని క్షమించి, కరుణించుగాక! వారి సత్కార్యములను వారి పిల్లలు కొనసాగింతురు గాక!

మరో జనాజ గౌ॥ ముహమ్మద్ అన్వర్ అహ్మద్ హైద్రాబాదీ గారిది. 22 మే తేదీన 94 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా అలైహి రాజివూన్. వీరి కుటుంబములో అహ్మదియ్యత్ వీరి దాద షేఖ్ దావూద్ అహ్మద్ గారితో ప్రవేశించినది. ఆరంభములోనే వారి తండ్రి తమ ఇద్దరు కుమారులు అనగా ముహమ్మద్ అహ్మద్ అన్వర్ గారిని, మజీద్ అహ్మద్ గారిని విద్యాభ్యాసం కొరకు ఖాదియాన్ పంపారు. ఖాదియాన్‌లో మినారతుల్ మసీహ్‌లో అజాన్ ఇచ్చే అనుగ్రహము కూడ వీరికి లభించినది. ముహమ్మద్ అహ్మద్ గారు మొదటి నుండే హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్‌హు సత్సంగములో వుండు అనుగ్రహము పొందారు. దేశ విభజన తర్వాత హుజూర్‌తో కలిసి రబ్వా వచ్చేశారు. అనంతరం హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహ్మహుల్లాహుకు డ్రైవర్ కూడ పని చేశారు. అనంతరం వారు ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో తమ విద్యను పూర్తి చేసుకున్నారు. డిప్లోమా తర్వాత ఉర్దులో, ఇస్లామియాత్‌లో ఎమ్.ఏ.చేశారు. తర్వాత తాలీముల్ ఇస్లాం కళాశాలలో సదీర్ఘ కాలము వరకు సేవలందించారు. 1973 సం॥ నుండి 1976 సం॥ వరకు మూడు సంవత్సరములు తమను తాము సమర్పించుకొని గేంబియా వెళ్లారు. 1978 సం॥ నుండి 1986 సం॥ వరకు నైజేరియాలో బాలికల కళాశాలలో ఇస్లామియాత్ ఉపాధ్యాయులుగా వుండిరి. 1988 సం॥లో పాకిస్తాన్ నుండి జర్మని వలసవచ్చారు. అనంతరం 2009 సం॥లో అక్కడి నుండి ఇంగ్లాండ్‌కు వచ్చేశారు. తర్వాత ఇక్కడే వుండి పోయారు. మృతునికి నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. అందరు వివాహితులే. ఖజా బోర్డ్ జర్మని ఉపాధ్యక్షులుగా కూడ వుండిరి. ఒకప్పుడు జమాఅత్ జర్మని ఆడిటర్‌గా వుండిరి. వారి కుమార్తె అమ్తుల్ మజీద్ గారిట్లు వ్రాశారు. నా తండ్రి దుఆల నిధిగా వుండిరి. వారు తమ జీవితములో కేవలం నమాజ్. ఖుర్ఆన్, ఉపవాస వ్రతము, ఖిలాఫత్ సేవ చేయడమే పనిగా పెట్టుకొనిరి. పిల్లలందరమైన మాకు కూడ ఇదే బోధించారు. అల్లాహ్ తఆలా వారిని కరుణించి క్షమించుగాక!

నేటి చివరి జనాజ గౌ॥ సలీమ్ హసన్ అల్‌జాబి కీర్తి శేషవులు గారిది. వీరు సిరయా నివాసులు. 30 జూన్ తేదీన 90 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా అలైహి రాజివూన్. వారి కుమార్తె లుబ్నా అల్‌జాబీ గారు, వారి మనుమరాలు హిబ్బహ్ అల్‌జాబీ గారు డా॥ బిలాల్ తాహిర్ గారి భార్య ఇక్కడ ఇంగ్లాండ్‌లో వుంటారు. వారిట్లనిరి. సలీమ్ జాబీ గారు 1928 సం॥ డిసంబర్‌లో దమిష్క్ గ్రామీణ ప్రాంతములో జన్మించారు. 18 సం॥ల వయసులో జాబీ గారికి అహ్మదియ్యత్ పరిచయం ఒక సాధారణ అహ్మది వ్యవసాదారుడు గౌ॥ అబూజహీబ్ గారి ద్వారా ఏర్పడినది. కనుక జాబీ గారు ఇస్తిఖారహ్ చేయగా స్వప్నములో వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను చూసి, స్వప్నములోనే బైఅత్ చేశారు. అనంతరం అబూజహీబ్ గారు వారికి ఇస్లామీ ఉసూల్‌కి ఫిలాసఫీ పుస్తక అరబ్బి అనువాదమిచ్చారు. ఆ పుస్తకముపై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిత్రమును చూసి అప్పటి సిరియా అహ్మదియ్య జమాఅత్ అమీర్ గౌ॥ మునీరుల్ హస్నీ గారి వద్దకు చేరుకొని బైఅత్ చేశారు. వారి కుటుంబము తరపున, తండ్రి గారి ద్వారా చాలా వ్యతిరేకత ఎదురైనది. కాని మృతుడు నిలకడగా వుండిరి. అనంతరం హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని హయాంలో వారికి పాకిస్తాన్ వెళ్లే అవకాశము లభించినది. అక్కడ హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ పర్యవేక్షణలో రబ్వాలో ఆరు సంవత్సరములు గడిపారు. అక్కడే ధార్మిక విద్య పొంది, ఉర్దు భాష కూడ నేర్చుకున్నారు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఆదేశముతో వారి వివాహము పాకిస్తాన్‌లో అయినది. హుజూర్ వారి నికాహ్ చదివించారు. వారి భార్య పాకిస్తాన్ నివాసురాలు. మృతుని మనుమరాలు హిబ్బహ్ జాబీ గారిట్లు వ్రాశారు. మా దాద ఎల్లప్పుడు మాకు హితబోధ చేసేవారు, మా విద్య, శిక్షణ కొరకు సమయము కేటాయించేవారు. ఆధ్యాత్మిక ప్రగతి, ఖిలాఫత్‌తో ముడిపడి వుండుట గురించి ఎక్కువ పట్టుబట్టేవారు. వారి సతీమణి కొన్ని సంవత్సరముల క్రితం మృతి చెందారు. వారికి ఆరుగురు పిల్లలున్నారు. ఒక కుమారుడు వైద్యుడు. నయీముల్ జాబీ గారు కొన్ని సంవత్సరముల క్రితం అపహరణకు గురైనారు. ఇప్పటి వరకు వారి ఆచూకి తెలియరాలేదు. వసీముల్ జాబీ గారు పోలాండ్‌లోనే జమాఅత్ సభ్యులు. వీరు హిబ్బహ్ జాబీ గారి తండ్రి. ఇంకా ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు సిరియాలోనే వుంటున్నారు. హిబ్బహ్ జాబి గారు ఇక్కడ జమాఅత్ సేవలు అనగా పుస్తకముల అనువాదములో మంచి సలహాలు ఇస్తుంటారు. పని చేస్తున్నారు. భర్త మియాఁ తాహిర్ బిలాల్ గారు అనువాదము చేస్తుంటారు. వీరు భర్తకు సహకరిస్తారు. అల్లాహ్ తఆలా వీరి వినమ్రతలో శుభము కల్గించుగాక! వారి జ్ఞానమును మరింత పెంచుగాక!

వారి కుమార్తె లుబ్నా అబ్దుల్ ఖబీర్ అల్‌జాబీ గారిట్లు వ్రాశారు. దురాచారములను పాటించకూడదని మాకు హితబోధ చేసేవారు. అల్లాహ్‌తో సంబంధము, ప్రచారము గురించి చెప్పేవారు. పేదల కొరకు చాలా ఖర్చు చేసేవారు. మృతుని ద్వారా సిరియా, లెబ్నాన్‌లో చాలా మంది బైఅత్ చేశారు. వీరిలో క్రైస్తవులు కూడ వున్నారు. ఇంకా ఇట్లు వ్రాసిరి. ఖిలాఫత్‌తో ఎల్లప్పుడు ముడిపడివుండాలని, వర్తమాన ఖలీఫాల ఉపదేశములను పాటించాలని, ప్రచారములో అలసత్వము పాటించరాదు, సదా ప్రతి పని కొరకు దుఆ చేయవలెను, సత్య మార్గములో హింసకు తలొగ్గకూడదని వారు మాకు చివరి ఉపదేశము చేశారు. లెబ్నాన్ జమాఅత్ సదర్ ఉమరుల్ అమ్ గారిట్లు వ్రాశారు. అహ్మదీయులతో పరిచయము కాక ముందు మేము సలీముల్ జాబీ మృతుని పుస్తకములను చదివేవారము. అందులో వర్తమాన ఇమామ్ అవతరణ, వారి జమాఅత్ గురించి సంజ్ఞలు వుండేవి. మేము ఇవన్ని చదివిన తర్వాత వారు మాకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, వారి జమాఅత్ గురించి తెలిపారు. అనంతరం బైఅత్ చేయమని అనేవారు. ఇది వారి ఒక ప్రత్యేక పద్ధతి. అన్ని చోట్ల ఇదే సఫలమగునని అనలేము. వారు ఈ విధంగా ప్రచారము చేశారు. ఇలా చాలా మందిని అహ్మదీయులుగా మార్చారు. ఇప్పుడు నా పుస్తకములను విడిచి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, వారి ఖలీఫాల, జమాఅత్ పుస్తకములు చదవడంని మాకు చెప్పారు.

లెబ్నాన్‌లోని ప్రారంభ అహ్మదీయులమైన మేము మృతుని ద్వారనే బైఅత్ చేశాము. కనుక ఈ విషయములో మేము వారి ఉపకారమును అంగీకరిస్తున్నాము, వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాము, వారి కొరకు దుఆ చేస్తుంటాము. సిరియా నివాసులై ప్రస్తుతం కెనడలో వుంటున్న ముతజిల్ ఖజఖ్ గారు ఇట్లు వ్రాసిరి. నేను సిరియాలో ఒక లోకల్ జమాఅత్ సదర్‌గా వుంటిని. అప్పుడు చాలా సార్లు అల్‌జాబీ గారితో కలిసినాను. ఖిలాఫత్ పాదాళ చెంతన నేను మరణము పొందాలని ఆశిస్తున్నానని వారు అనేకసార్లు అన్నారు.

ఇక్కడ అరబ్బి డెస్క్‌లో జమాఅత్ ముబల్లిఘ్‌గా వున్న మీర్ అన్జుమ్ పర్వేజ్ గారు ఇట్లు వ్రాశారు. ఖిలాఫత్ వ్యవస్థ గురించి ఎప్పుడు ఏ విషయము చెప్పినను వారు వెంటనే అంగీకారము తెలిపేవారు. జమాఅత్ వ్యవస్థ ఏమి ఆదేశించినను నేను దానికి కట్టుబడి వుంటానని అనేవారు. 2011 స॥లో సిరియా నుండి జల్సా సాలానా ఇంగ్లాండ్ కొరకు వచ్చినప్పుడే ఇక్కడ ఖిలాఫత్ పాదాల చెంతన నా ప్రాణాలు పోవుట కంటే గొప్ప సత్కారము నాకు మరొకటి లేదని అనేవారు. జాబీ గారి ద్వారా చాలా మంది అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. వారిలోని అధికులు జమాఅత్, ఖిలాఫత్ విశ్వసనీయులు, వినమ్రులైన అహ్మదీయులు. మేము వారితో చాలా నేర్చుకున్నామని, వారి ద్వారా అహ్మదియ్యత్ స్వీకరించామని చాలా మంది నాకు ఉత్తరములు వ్రాశారు. ఇంకా జాబీ గారిట్లనేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు ఎలా వుండేవారో అరబ్బులకు తెలియుటకు నా పుస్తకము 'హయాతె ఖుద్సీ'ని అరబ్బి బాషలో అనువదించమని హజ్రత్ మౌలానా గులాం రసూల్ రాజేకీ గారు నాకు స్వయముగా చెప్పారు. కావున వారు 'హయాతె ఖుద్సీ' అనువాదము అరబ్బిలో చేశారు. అరబ్బి వారి మాతృ భాష. ఇంకా వారికి ఉర్దు కూడ వచ్చేది. మంచిగా మాట్లాడేవారు, పారసీకము వచ్చేది, ఆంగ్లము కూడ వచ్చేది. అవసరమున్న మేరకు వచ్చేది.

2005 సం॥లో నేను ఖాదియాన్ జల్సకు వెళ్లినప్పుడు అక్కడ వారు నాతో భేటి అయినారు. చిన్నపాటి భేటి అయినను చాలా విధేయతతో కలిశారు. జల్సా సందర్భమున నాతో ఇంగ్లాండ్‌లో కూడ కలిసినారు. అహ్మదియ్య ఖిలాఫత్ పట్ల నాకు సంపూర్ణ నమ్మకమున్నది, పరిపూర్ణ విధేయత, విశ్వాసము కలిగి వున్నాను, జమాఅత్ వ్యవస్థతో ఎల్లప్పుడు ముడిపడి వుండేందుకు మీరు న్యా కొరకు దుఆ చేయండని వారెంతో వినయముతో అన్నారు. వారి సంతానమును, వంశమును కూడ సంపూర్ణ విశ్వసనీయతతో జమాఅత్ వ్యవస్థతో ముడిపడి వుండేందుకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! అల్లాహ్ తఆలా వారిని క్షమించి కరుణించు గాక!

ఇప్పుడు నేను జుమా నమాజ్ తర్వాత నేనింతకు ముందు చెప్పినట్లు లేదా చెప్పకున్నను జుమా నమాజ్ తర్వాత వీరందరి పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు చదివింతును.

------- ఖుత్బా సానియా ------

# జుమా ప్రసంగము

నేడు ఉదయం మనము పండుగ నమాజ్ కూడ చదివినాము. నేడు జుమా కూడ. పండుగ, జుమా రెండు ఒకే రోజు వచ్చినప్పుడు ఇష్టమున్న వారు జుమా చదవవచ్చును లేదా జుహర్ నమాజ్ చదవ వచ్చునని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము గలదు. కాని మేము మాత్రము జుమాయే చదువుతామని వారొక సందర్భమున ఉపదేశించారు. వారు జుమా చదివిరి.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కొన్ని పంక్తులను సేకరించాను. వీటిలో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమ అవతరణ ఉద్దేశ్యమును ప్రస్తావించారు. తమ సంస్థ గురించి, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్‌గా నమ్ముతున్నట్లు. వాస్తవ రీతిలో సజీవ ప్రవక్త వారే అని చాలా విజ్ఞానవంతమైన విషయములు తెలిపారు.

నా రాకకు రెండు ఉద్దేశములున్నవి. ముస్లిముల కొరకు వారు నిజమైన ధర్మబద్ధత, పవిత్రతను స్థాపించుకోవలెను. ముస్లిములుగా అల్లాహ్ తఆలా కోరిన విధంగా వారు స్వచ్ఛమైన ముస్లిములు కావలెను. సంపూర్ణ విధేయతతో వారు అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించవలెను. క్రైస్తవుల కొరకు రెండవ ఉద్దేశము వారు ఇట్లు చెప్పారు. క్రైస్తవుల కొరకు శిలువను ధ్వంసము చేయుట, వారి కృత్రిమ దేవుడు కనిపించకుండా పోవడము. ప్రపంచము బొత్తిగా అతణ్ణి మరచిపోవలెను. ఏకేశ్వరుడైన అల్లాహ్‌ను ఆరాధించవలెను.

రెండు వందల కంటే అధిక దేశములలో వినమ్రులు వున్నట్లు, వారి బైఅత్ చేసిన వారున్నట్లు మనము నేడు చూస్తున్నాము. వారు చెప్పినప్పుడు వందలలో వుంటారని చెప్పారు. అల్లాహ్ తఆలా కృపానుసారము నేడు ప్రతి సంవత్సరం లక్షలలో బైఅత్‌లు అగుతున్నవి. ప్రజలు ప్రాపంచిక మలినము నుండి బయటకు వచ్చి, నిజమైన పవిత్రత పొందాలని, దేవదూతల వలె జీవితము గడపాలనేదే ఈ సంస్థ స్థాపన ముఖ్య ఉద్దేశము.

వారి అలైహిస్సలాం ఈ ఆదేశము మేరకు మన స్థితులను సరియైన ఇస్లాం స్థితిలోకి మార్చుకొనుట మన కర్తవ్యము. శత్రువు నోరు మూయించడానికి, శత్రువుపై విజయము సాధించుటకు ఇదే నిజమైన మార్గము.

ఈ మహా గొప్ప ప్రవక్త ప్రపంచములో రానిచో ప్రపంచములో అవతరించిన చిన్న చిన్న ప్రవక్తలు ఉదా॥ యూనుస్, అయ్యూబ్, మరియమ్మ కుమారుడు మసీహ్, మలాకి, యహ్యా, జకరియ్యా మొదలగు వారి సత్యము కొరకు మన వద్ద ఎలాంటి నిదర్శనము లేకుండెను. వాస్తవానికి అందరు దైవ సమీపులు, ప్రియులే. వీరు కూడ ప్రపంచములో సత్యులుగా భావించబడుట ఈ ప్రవక్త ఉపకారమే. అల్లాహుమ్మ సల్లి వసల్లిమ్ వబారిక్ అలైహి వ ఆలిహి అజ్మయీన్, వ ఆఖిరు దావానా అనిల్ హందు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 31 జులై 2020,(31 వఫా 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ۔ بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

నేడు ఉదయం మనము పండుగ నమాజ్ కూడ చదివినాము. నేడు జుమా కూడ. పండుగ, జుమా రెండు ఒకే రోజు వచ్చినప్పుడు ఇష్టమున్న వారు జుమా చదవవచ్చును లేదా జుహర్ నమాజ్ చదవ వచ్చునని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము గలదు. కాని మేము మాత్రము జుమాయే చదువుతామని వారొక సందర్భమున ఉపదేశించారు. వారు జుమా చదివిరి. (సునన్ ఇబ్నే మాజా, కితాబుల్ ఇఖామతు స్సలాత్, బాబ్ మా జాఅ ఫిమా ఇజా ఇజ్తిమాఅల్ ఇదైన్ ఫి యౌమిన్ హదీస్ 1310, 1311,1312)

అందుకే దీని ఆధారంగా నేను అమీర్ గారికి ఇట్లు సూచించాను. జుమా నమాజ్ చదవకుండా జుహర్ నమాజ్ చదవ దలచిన వారు జుహర్ నమాజ్ సామూహికంగా చదవ వగలరు. అయినను ఇప్పటి పరిస్థితుల కారణంగా మస్జిదులో ఎక్కువ మంది గుమికూడ లేరు. గృహములలో వున్నచో, సమయము కూడ లభించినచో గతములో గృహములలో జుమా నమాజ్ చదివినట్లే ఇప్పుడు కూడ చదవ వచ్చును, చదవండి. సమయము లేనివారు జుహర్ నమాజ్ కూడ చదవ వచ్చును. కాని ఇక్కడ మేము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణను అనుసరిస్తూ జుమా నమాజ్ చదువుతున్నాము.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ హయాంలో ఒక సారి ఇదే విధంగా అజ్‌హా పండుగతో పాటు జుమా కూడ వచ్చెను. వివిధ వ్యక్తులు తమ తమ నిదర్శనముల ఆధారంగా జుమా చదవకూడదు, జుహర్ నమాజ్ చదవ వలెనని తమ తమ అభిప్రాయమును తెలియజేశారు. ఇందుకు బదులుగా వారు చాలా చక్కటి సమాధానమిచ్చారు. జుహర్ నమాజ్ చదవాలని సూచించిన వారికి ఇట్లు బదులిచ్చిరి. మన అల్లాహ్ పోషకుడు, దాత మనకు రెండు రెండు పండుగలు ప్రసాదించెను. నెయ్యితో చేసిన రెండు చక్కటి చపాతీలు లభించినప్పుడు అందులోని ఒక దానిని ఎవడు తిరస్కరించును. ఏదేని ప్రత్యేక ఇబ్బంది ఎదురైతే తప్ప అతడు రెండింటిని తీసుకొనును. అందుకే ఏదేని ఇబ్బంది ఎదురైనచో జుమా నమాజ్ చదవకుండా జుహర్ నమాజ్ చదవవచ్చునని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతించారు. కావున ఎవరైనా సరే అతనిని నిందించికూడదు. రెండు నమాజులను అనగా పండుగ నమాజ్‌తో పాటు జుమా నమాజ్ కూడ చదివే అవకాశము కొందరికి లభించును. వీరు వెసులుబాటును ఉపయోగించుకోలేదని ఎవరు నిందించకూడదు. వెలసుబాటు లభించినది. కాని మేము జుమా నమాజ్ చదువుతామని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణ మనకు లభిస్తుంది. (సేకరణ ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 2, పుట 208-210, ఖుత్బా ఈదుల్ అజ్‌హియ, ప్రసంగం ఫిబ్రవరి 11, 1938).

నేను చెప్పినట్లు మేము జుమా చదవుతున్నాము. కాని నేను ఖుత్బా సంక్షిప్తంగా ఇచ్చెదను. ఇందుకు నేను హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కొన్ని పంక్తులను సేకరించాను. వీటిలో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమ అవతరణ ఉద్దేశ్యమును ప్రస్తావించారు. తమ సంస్థ గురించి, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్‌గా నమ్ముతున్నట్లు. వాస్తవ రీతిలో సజీవ ప్రవక్త వారే అని చాలా విజ్ఞానవంతమైన విషయములు తెలిపారు. మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి, అంతస్తును తగ్గిస్తున్నామని వ్యతిరేకులు మనపై ఆరోపణలు చేస్తుంటారు. మేము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయితో పాటు, నామము తర్వాత ఖాతమున్నబియ్యీన్ అని వ్రాయవలెనని పాకిస్తాన్ అసంబ్లీలో తీర్మాణించి వారి పట్ల ఎంతటి గొప్ప ప్రేమను, వారి స్థాయినని వ్యక్తపరచినామని వారు గర్వ పడుతున్నారు. వారి

హృదయములు కూడ ఇలాగే సాక్ష్యమిస్తూ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పద్ధతిని ఆచరించునట్లు చేసినచో నిజంగా ఇది చాలా గొప్ప విషయము. కాని వారి కర్మలు వారిని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చిన బోధనల నుండి చాలా దూరముగా ఉన్నాయి. ఒకవేళ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలమునకు తిరిగి వెళ్లి వారు చెప్పిన ఆ బోధన, వారు చూపిన ఆ ఆదర్శమును అలవర్చుకొన్నచో ముస్లిములు పరస్పరం ముస్లిముల తలలు నరుక్కోరు. ఈ కాలపు ఇమామ్ అయిన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుని బైఅత్ పరుగెత్తుకుంటూ వచ్చి చేసేవారు.

ఖాతమున్నబియ్యీన్ అనే పదము తప్పక వ్రాయవలెనని తీర్మానించి ఘన కార్యము చేశారని, అహ్మదీయుల మార్గములో పెద్ద ఆటంకము సృష్టించారని వీరు భావిస్తున్నారు. అహ్మదీయులే ఖాతమున్నబియ్యీన్ అత్యంత గొప్ప భావము కలగి వున్నారని ఈ బుద్ధిహీనులకు తెలియదు. ఈ భావము మనకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అందించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పదములలో వున్న శక్తికి సమీపమునకు కూడ వీరు చేరుకోలేరు. వారి క్షణం క్షణం, పనిలో హజ్రత్ ఖాతముల్ అన్బియా ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమాభిమానము తొణికిసలాడుతుంది. వీరి ఆలోచనలు కూడ అక్కడి వరకు చేరుకోలేవు. ఈ విషయము గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనేక ఆదేశములు గలవు, వ్యాసములు గలవు, ఉపదేశములు గలవు. ఇప్పుడు ఉదాహరణగా కొన్నింటిని నేను తెలుపుతాను. తమ అవతరణ ఉద్దేశము, సంస్థ అభివృద్ధి గురించి ఇట్లన్నారు. విరోధులను సంబోధిస్తు ఇట్లనిరి.

నా రాకకు రెండు ఉద్దేశములున్నవి. ముస్లిముల కొరకు వారు నిజమైన ధర్మబద్ధత, పవిత్రతను స్థాపించుకోవలెను. ముస్లిములుగా అల్లాహ్ తఆలా కోరిన విధంగా వారు స్వచ్ఛమైన ముస్లిములు కావలెను. సంపూర్ణ విధేయతతో వారు అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించవలెను. క్రైస్తవుల కొరకు రెండవ ఉద్దేశము వారు ఇట్లు చెప్పారు. క్రైస్తవుల కొరకు శిలువను ధ్వంసము చేయుట, వారి కృత్రిమ దేవుడు కనిపించకుండా పోవడము. ప్రపంచము బొత్తిగా అతణ్ణి మరచిపోవలెను. ఏకేశ్వరుడైన అల్లాహ్‌ను ఆరాధించవలెను. ఇట్లనిరి. నా ఈ ఉద్దేశములను చూసి ఈ ప్రజలు ఎందుకు నన్ను వ్యతిరేకిస్తున్నారు? సహజ దాంబికముతో చేసిన పని, ప్రాపంచిక మలిన జీవితముతో జీవితము గడిపినచో వారు స్వయంగా ఈ విషముతో నాశనమైపోతారు. నా హృదయములో ఎలాంటి దాంబికమున్నచో, మలినమున్నచో ఇటువంటి పనులలో శుభము కలుగదు. వాటి వలన వాటి ఫలితములు తక్షణమే బహిర్గతమగును. అలా నాశనమైపోతారు, అంతమైపోతారు. ఇట్లనిరి. అసత్యుడు ఎన్నడైనా సఫలమగునా? إِنَّ اللّٰهَ لَا يَهْدِي مَنْ هُوَ مُسْرِفٌ كَذَّابٌ○ (అల్ మోమినూన్: 29)అనగా నిశ్చయముగా అల్లాహ్ తఆలా హద్దులు మీరిన వానికి, ఎక్కువ అబద్ధములాడు వానికి ఎన్నటికి విజయము కలిగించడు. إِنَّ اللّٰهَ لَا يَهْدِي مَنْ هُوَ مُسْرِفٌ كَذَّابٌ○ ఇట్లనిరి. అసత్యుని అసత్యమే అతని వినాశనానికి సరిపోతుంది. అసత్య వ్యక్తిని నాశనము చేయుటకు అతని అసత్యమే సరిపోతుంది. కాని అల్లాహ్ తఆలా వైభవము, అతని ప్రవక్త శుభముల బహిర్గతము, సాక్ష్యము కొరకు, అల్లాహ్ తఆలా తన స్వహస్తముతో నాటిన మొక్కను స్వయంగా దేవదూతలు రక్షించెదరు. ఇది దాసుల పని కాదు. అల్లాహ్ తఆలా ఈ పనిని ప్రారంభించినప్పుడు దీనిని దేవదూతలు రక్షింతురు. దీనిని నిలిపివేసే వారెవరున్నారు? ఇదొక సవాలు. ఎంత వ్యతిరేకించినను అల్లాహ్ తఆలా కృపానుసారము అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధి చెందుతుంది. ఇట్లనిరి. నా సంస్థ కేవలం వ్యాపారమైనచో ఇది నామరూపాల్లేకుండా అంతమై పోయేది. కాని ఇది అల్లాహ్ తఆలా తరపున అయినచో ఖచ్చితంగా ఇది అల్లాహ్ తఆలా తరపుననే గలదు. కావున ప్రపంచం మొత్తం దీనిని వ్యతిరేకించినను ఇది పెరుగును, వ్యాపించును. దేవదూతలు దీనిని రక్షింతురు. నా వెంట ఒక్క వ్యక్తి కూడ వుండనిచో ఇట్లనిరి. ఒక్క వ్యక్తి కూడ నా వెంట లేకున్నచో,ఎవరు నాకు సహాయం చేయకున్నను ఈ సంస్థ సఫలమగునని నేను నమ్ముతున్నాను.

ఇట్లనిరి. నేను వ్యతిరేకతను పట్టించుకోను. అది జరుగుతూనే వుంటుంది. నా సంస్థ ప్రగతి కొరకు ఇది కూడ అనివార్యమని నేను భావిస్తున్నాను. ప్రపంచములో అల్లాహ్ తఆలా అవతార పురుషుడు, ఉత్తరాధికారి వచ్చినప్పుడల్లా ప్రజలు అతనిని వ్యతిరేకించకుండా అంగీకరించినట్లు ఎన్నడు జరగ లేదు. ప్రపంచ పరిస్థితి చాలా విచిత్రంగా వుంది. మానవుడు ఎంతటి సత్యమైన స్వభావము కలిగి వున్నను ఇతరులు అతనిని వెంబడించడం వదిలిపెట్టరు. వారు వమర్శిస్తూనే వుంటారు. అల్లాహ్ తఆలా కృపానుసారము మన సంస్థ మూడు పువ్వులు ఆరు కాయలుగా అభివృద్ధి చెందుతుంది.

రెండు వందల కంటే అధిక దేశములలో వినమ్రులు వున్నట్లు, వారి బైఅత్ చేసిన వారున్నట్లు మనము నేడు చూస్తున్నాము. వారు చెప్పినప్పుడు వందలలో వుంటారని చెప్పారు. అల్లాహ్ తఆలా కృపానుసారము నేడు ప్రతి సంవత్సరం లక్షలలో బైఅత్‌లు అగుతున్నవి. ప్రజలు ప్రాపంచిక మలినము నుండి బయటకు వచ్చి, నిజమైన పవిత్రత పొందాలని, దేవదూతల వలె జీవితము గడపాలనేదే ఈ సంస్థ స్థాపన ముఖ్య ఉద్దేశము. (మల్ఫూజాత్ సంపుటి 8, పుట 148-149).

వారి అలైహిస్సలాం ఈ ఆదేశము మేరకు మన స్థితులను సరియైన ఇస్లాం స్థితిలోకి మార్చుకొనుట మన కర్తవ్యము. శత్రువు నోరు మూయించడానికి, శత్రువుపై విజయము సాధించుటకు ఇదే నిజమైన మార్గము.

తమతో తమ జమాఅత్ సంపూర్ణ విశ్వాసము, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల నిజమైన విధేయతను తెలుపుతు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

నేను నిజముగా తెలుపుతున్నాను, అల్లాహ్ తఆలా ప్రమాణము చేసి చెప్తున్నాను. నేను, నా జమాఅత్ ముస్లిములమే. ఒక నిజమైన ముస్లిం విశ్వసించినట్లే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించెదము. ఇస్లాం హద్దులను ఒక్క అడుగు దాటడం కూడ వినాశనమని నేను నమ్ముతాను. ఒక వ్యక్తి ఎంత వరకు శుభములు, అనుగ్రహములు పొందవచ్చునో, ఎంత వరకు దైవ సామీప్యము పొందవచ్చునో అదంతా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన విధేయత, ప్రేమ వల్లనే పొందవచ్చునని లేనిచో పొందలేడని నా మతము. వారికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తప్ప మరో సన్మార్గము లేనే లేదు. మసీహ్ అలైహిస్సలాం ఇదే శరీరముతో ఆకాశమునకు చేరుకున్నారని, ఇప్పటి వరకు బ్రతికి వున్నారని నేను నమ్మననే విషయము కూడ సత్యమే. ఎందుకనగా ఈ విషయమును నమ్మినచో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తీవ్ర అవమానానికి, అవహేళనకు గురవుతారు. ఒక్క క్షణం కొరకు కూడ నేను అవమానమును భరించలేను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం 63 సంవత్సరముల వయసులో పరమపదించారని అందిరికి తెలుసు. పవిత్ర నగరమైన మదీనాలో వారి సమాధి గలదు. ప్రతి సంవత్సరం అక్కడికి లక్షలాది మంది కాబా యాత్రికులు వెళుతుంటారు. మసీహ్ గురించి మృత్యువును నమ్ముట లేదా మృత్యువును వారికి అంటగట్టుట అమర్యాద అయినప్పుడు ఇటువంటి అవమానము, అమర్యాదను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎందుకు అంటగట్టుతారు? వారు మరణించారని, సమాధి చేయబడ్డారని ఎందుకు అంటారు. కాని వారు మరణించారని మీరు చాలా సంతోషముతో అంటారు. పద్యములు పాడేవారు చాలా ఆనందముతో వారి మరణ సంఘటనలను ప్రస్తావిస్తారు. అవిశ్వాసులతో పాటు మీరు కూడ వారు మరణించారని విశాల హృదయముతో ఒప్పుకుంటారు. ఇట్లనిరి. ఇలాంటప్పుడు హజ్రత్ ఈసా మరణము పట్ల ఏ ఆపద వచ్చినదని మీ ఆగ్రహాం కట్టలు తెంచుకుంటుంది. (వీరు ఏమంటున్నారో అని ఇప్పటకి కొందరు వ్యక్తులు, కొన్ని వర్గములు, కొందరు పండితులు ఆందోళన చెందుతున్నారు. ఇక రానే రాడని కొందరు ఈసా అలైహిస్సలాంను నిరాకరిస్తున్నారు. ఇప్పటికి అక్కడే జీవించి వున్నారని కాని తర్వాత వస్తారు అని కొందరంటున్నారు.)

ఏది ఏమైనప్పటికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణము గురించి విని

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2020-2022, **Vol. 5. Thursday, 03 SEP2020 Issue No. 36.**

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

**ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)**

మీరు ఇలాగే కన్నీరు పెట్టుకుంటే మాకు ఎలాంటి బాధ కలిగేది కాదు. కాని బాధాకరమైన విషయమేమనగా ఖాతమున్నబియ్యీన్, ఇహపరలోక నాయకుల గురించి మీరు మరణమును ఎంతో సంతోషంగా అంగీకరిస్తారు. తనను తాను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం షూలేస్ (బూట్ల త్రాడు) కట్టుటకు కూడ అనర్హుడనని ప్రకటించుకున్న వ్యక్తి గురించి బ్రతికే వున్నాడని నమ్ముతారు. అతని గురించి మరణము అనే పదమును చెప్పగానే మీకు కోపం వస్తుంది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇప్పటికి బ్రతికి వుంటే ఎలాంటి అభ్యంతరము ఏర్పడేది కాదు. ఎందుకనగా వారు ప్రపంచములోనే సాటిలేని శాసనమును తీసుకొని వచ్చిరి. వారు చూపించిన ఆచరణలను ఆదమ్ నుండి ఇప్పటి వరకు ఎవరు ఉదాహరణ, ఆదర్శముగా చూపలేరు. నేను మీతో నిజముగానే చెప్తున్నాను. ప్రపంచానికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికి అవసరమున్నంతగా మసీహ్ ఉనికి అవసరము లేకుండెను. వారెంత గొప్ప పవిత్రులైన వ్యక్తులనగా వారు మృతి చెందినప్పుడు అనుచరులు పిచ్చివారిగా మారిపోయిరి. ఎంతగా అనగా ఎవరైనా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను మృతుడని అన్నచో నేను అతని తల నరికి వేస్తానని హజ్రత్ ఉమర్ ఖడ్గము తీసుకొని అరుస్తుండిరి. ఈ ఉద్రేక పరిస్థితిలో అల్లాహ్ తఆలా హజ్రత్ అబూ బకర్‌కు ఒక ప్రత్యేక కాంతి, దూరదృష్టి ప్రసాదించెను. అందరిని ప్రోగు చేసి వారొక ప్రసంగము చేసిరి. అక్కడ ఈ సూక్తిని పఠించిరి. وَمَا مُحَمَّدٌ اِلَّا رَسُوۡلٌ قَدۡ خَلَتۡ مِنۡ قَبۡلِهِ الرُّسُلُ (ఆలే ఇమ్రాన్ :145) అనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ప్రవక్త మాత్రమే. వారి కంటే పూర్వము అవతరించిన ప్రవక్తలందరు మృతి చెందారు. ఇట్లనిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించినప్పుడు అనుచరులందరు అక్కడే వున్న స్థితిలో హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ ఈ సూక్తిని ఎందుకు చదివారు, దీనితో వారి కోరిక, ఉద్దేశమేమిటి? అని మీరు గ్రహించి, ఆలోచించి చెప్పండి. నేను నిస్సందేహంగా చెప్తున్నాను. మీరు ఈ విషయమును నిరాకరించలేరు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందినప్పుడు అనుచరుల హృదయములకు తీవ్ర బాధ కలిగెను. ఆ మరణమును ముందస్తుగా, అసందర్భమైనదిగా భావించిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణ వార్తను వినుటకు వారు ఇష్ట పడలేదు. హజ్రత్ ఉమర్ లాంటి గొప్ప స్థాయి గల అనుచరులు ఇంత ఉద్రేకములో వుండగా ఈ సూక్తి తప్ప మరేది వారి ఆగ్రహమును చల్లార్చలేక పోయెను. హజ్రత్ ఈసా బ్రతికి వున్నారనే విషయము వారికి తెలిసినచో లేదా నమ్మకమున్నచో వారు సజీవముగానే మరణించేవారు. వారు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అమితాభిమానము కలిగి వుండిరి. వారి జీవితము తప్ప మరెవరి జీవితమును వారు భరించ లేరు. కావున వారెలా చూస్తు చూస్తు వారిని మృతునిగా చూస్తు, మసీహ్‌ని బ్రతికి వున్నట్లు ఎలా నమ్మగలరు. అనగా హజ్రత్ అబూబకర్ ప్రసంగము చేసినప్పుడు వారి కోపము తగ్గిపోయినది. అప్పుడు అనుచరులు మదీనా వీధులలో ఈ సూక్తిని చదువుకుంటూ తిరిగేవారు. ఈ సూక్తి నేడే అవతరించినదని వారు భావించేవారు. అప్పుడు హస్సాన్ బిన్ సాబిత్ ఒకశోక పద్యము వ్రాసిరి. అందులో వారిట్లనిరి.

كُنتَ السَّوَادَ لِنَاظِرِي فَعَمِيَ عَلَيْكَ النَّاظِرُ
مَنْ شَآءَ بَعْدَكَ فَلْيَمُتْ فَعَلَيْكَ كُنتُ أُحَاذِرُ

అందరు చనిపోయారని పై సూక్తి తెలిపినందున ఇక ముందు ఎవరి మరణమును పట్టించుకోనని హస్సాన్ బిన్ సాబిత్ కూడ చెప్పిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణము కంటే ఎక్కువ మరెవరి మరణము అనుచరులను బాధించ లేదు. వారీ విషయమును భరించ లేక పోయారు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందినప్పుడు ప్రపంచములో జరిగిన మొదటి ఏకాభిప్రాయమిది. ఇందులో హజ్రత్ మసీహ్ మరణము గురించి కూడ ఏకగ్రీవ తీర్మానము జరిగెను.

(లెక్చర్ లుధియాన, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 260–262) (మల్ఫూజాత్ సంపుటి 8, పుట 224–227)

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి అంతస్తును తెలుపుతు మరొక సందర్భమున హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

తమ ఉనికి, తమ లక్షణములు, తమ కర్మలు, తమ పనులు, తమ ఆధ్యాత్మిక, పవిత్ర శక్తుల వేగవంతమైన నదితో సంపూర్ణ ఆదర్శము, విజ్ఞాన, ఆచరణ, సత్యమైన, అనుకూల ఉదాహరణ చూపిన వ్యక్తియే పరిపూర్ణ మానవులనబడిరి. దేనిని వీడలేదు. విజ్ఞాన, ఆచరణమైనది కూడ. సత్యపు ప్రమాణములను కూడ, నిలకడ కూడ, జ్ఞానము, విజ్ఞానము కూడ ఎంతో ఆదర్శముగా చూపి సంపూర్ణ మానవులనబడిరి. ఇంకా ఇట్లనిరి. అందరికంటే ఎక్కువ పరిపూర్ణులు, అందరికంటే ఎక్కువ సంపూర్ణుడు, పరిపూర్ణ ప్రవక్త సంపూర్ణ శుభములతో వచ్చిరి. వారి ఆధ్యాత్మిక అవతరణ, ఉద్భవము వలన ప్రపంచములో మొదటి ప్రళయము సంభవించెను. మృత్యువువాత పడ్డ ఒక ప్రపంచము వారి రాకతో ప్రాణము పోసుకొనెను. అనగా ఆధ్యాత్మిక జీవితము వారికి లభించెను. ఆ పవిత్ర ప్రవక్త పవిత్ర ఇమామ్, ప్రవక్తలలో ఉత్తముడు, ప్రవక్తలకే గర్వ కారణము అయిన హజ్రత్ ఖాతముల్ అన్బియా గౌరవనీయులైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం. ఓ అల్లాహ్! నువ్వు ప్రపంచము మొదలైనప్పటి నుండి ఎవరిపై పంపని కరుణ, శాంతిని ఈ పవిత్ర ప్రవక్తపై పంపుము. ఈ మహా గొప్ప ప్రవక్త ప్రపంచములో రానిచో ప్రపంచములో అవతరించిన చిన్న చిన్న ప్రవక్తలు ఉదా॥ యూనుస్, అయ్యూబ్, మరియమ్మ కుమారుడు మసీహ్, మలాకి, యహ్యా, జకరియ్యా మొదలగు వారి సత్యము కొరకు మన వద్ద ఎలాంటి నిదర్శనము లేకుండెను. వాస్తవానికి అందరు దైవ సమీపులు, ప్రియులే. వీరు కూడ ప్రపంచములో సత్యులుగా భావించబడుట ఈ ప్రవక్త ఉపకారమే. అల్లాహుమ్మ సల్లి వసల్లిమ్ వబారిక్ అలైహి వ ఆలిహి అజ్మయీన్, వ ఆఖిరు దావానా అనిల్ హందు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

(అత్మామే హుజ్జత్, రుహాని ఖజాయిన్ సంపుటి 8, పుట 308)

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి అంతస్తు నిజమైన భావము అల్లాహ్ తఆలా మనకు ప్రసాదిస్తు వారిపై ఎల్లప్పుడు దురూద్ పంపుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించు గాక! గతము కంటే ఎక్కువ మనము అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లు వారమగుదుము గాక! మనము మన ఆచరణతో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమను నిరూపించుటకు ఇదే ఉత్తమ పద్ధతి. మనము ఈ విషయమును తమ హృదయములలో నాటుకున్నచో మనము వ్యతిరేకుల వ్యతిరేకతకు సమాధానము ఇవ్వగలము. అనగా మన ఆచరణ స్థితులు ఆయా వ్యతిరేకుల వ్యతిరేకతకు సమాధానమగును. అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక!

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz